
## టీ ఫైబర్ ద్వార ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు అందిస్తాం



16లో.. ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 9, డిసెంబర్ 2024 — 16 పేజీలు


2 లో..





# బిల్లుల కోసం.. ఎదురు చూపులు

ఆందోళనలకు సిద్ధమవుతున్న తాజా మాజీలు

నేడు చలో అసెంబ్లీకి వెళ్ళనున్న తాజా మాజీలు

మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు

అప్పుల పాలై నష్టపోయిన తాజా మాజీ సర్పంచులు

జగిత్యాలబ్యూరో, ప్రభాతవార్త : సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం కావస్తుంది . ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియగానే ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. సంవత్సర కాలంగా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు ఆందోళన లు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వినతి పత్రాలు అందజేయడం మంత్రులను కలవడం జరిగిన నష్టాన్ని తెలిపి బిల్లులు మంజూరు చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ డిమాండ్ చేసింది. నేటికీ బిల్లులు బకాయి పడటంతో ఎదురుచూస్తూ వచ్చారు.

## (పి.హెచ్.సి )ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి పూజతో ముందడుగు..





2లో..

1కోటి 43 లక్షల నిధులతో పి.హెచ్.సి నిర్మాణం ప్రారంభం..

తీరనున్న బీర్పూర్ మండల ప్రజల ఎన్నో రోజుల కల...

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల ప్రజల కల ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు గురించి వార్త దినపత్రికలో బీర్పూర్ మండలంలో (పి.హెచ్.సి)నిర్మాణం ఎప్పుడు..? ప్రకటనలకే పరిమితం కానీ ప్రారంభం కానీ నిర్మాణ పనులు.. అధికారుల నిర్లక్ష్యమా మరేదైనా కారణమా త్వరగా (పీ.హెచ్.సి )నిర్మాణం చేయలని కోరుతున్న మండల ప్రజలు అని కొన్ని రోజుల క్రితం ప్రచురితమైన ప్రత్యేక కథనం అధికారులలో చలనం తీసుకొచ్చింది.



# లక్షలు వెచ్చించారు... లక్షణంగా దిలేశారు

నిరుపయోగంగా మాంసం విక్రయ కేంద్రం

వ్యర్థాలు ఇష్టా రాజ్యాంగ పడేయడంతో

అనారోగ్యాల బారిన పడుతున్న కార్మిక కుటుంబాలు

పట్టించుకోని సింగరేణి అధికారులు

రామగిరి ప్రభాతవార్త :

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సింగరేణి కార్మిక కుటుంబాల సౌకర్యార్థం లక్షలు వెచ్చించి నిర్మించిన మాంసం విక్రయ కేంద్రం ఆరు సంవత్సరాలనుండి నిరుపయోగంగా పడివుంది. సెంటినరీ కాలనీ లో ఉన్నటువంటి చికెన్, మటన్, చేపల షాపుల సంఖ్య ఎక్కువ ఉండడం, వాటి వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడేయడంతో ఇటీవలే వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీంతో ప్రజలు బయటకు రావాలంటే, రోడ్లపై తిరగాలంటే భయపడు తున్నారు. మాంసం వ్యర్థాలతో కూడా అనారోగ్యాల బారిన పడుతు న్నారు.ఇప్పటికైనా ఇప్పటికే నిర్మించి ఉన్నటు వంటి మాంసం విక్రయ కేంద్రాన్ని వాడుకలోకి తీసుకురావాలని, కార్మిక కుటుంబాలు, ప్రజలు కోరుకుంటున్నారు.

14లో..

# మైనింగ్ యూనివర్సిటీ కోసం కృషి చేస్తా..



16లో..

## ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్‌రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సింగరేణి ఏరియా కోల్‌బెల్ట్ ప్రాంతంలో బొగ్గు గనిలో పనిచేస్తున్న పట్టభద్రుల చిరకాల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, కోల్‌బెల్ట్ ఏరియాలో మైనింగ్ యూనివర్సిటీకి కృషి చేస్తానని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గనీ కార్మికులకు అభయం ఇచ్చారు. గత రెండు రోజులుగా పారిశ్రామిక ప్రాంతాలైన గోదావరిఖని, రామగుండం, మంచిర్యాల ప్రాంతాలలో నరేందర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేస్తున్నారు.బొగ్గుగనులలో పనిచేస్తున్న పట్టభద్రుల ఆహ్వానం మేరకు అభ్యర్థి నరేందర్ రెడ్డి బొగ్గు బావుల వద్దకు వెళ్లి, వందలాది మంది కార్మికులను కలిసారు. తలకు బొగ్గుగని సెఫ్టీ లైటింగ్ పెట్టుకుని, సింగరేణి అధికారుల అనుమతితో, కొంత దూరం గనిలోనికి వెళ్లి, కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాలు పనిచేసారు.

# బిల్లులకై ఎదురుచూపులు

మొదటి పేజి తరువాయి..

కానీ నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి చేసిన పనులకు వడ్డీ పెరుగుతున్నడంతో తాజా మాజీ సర్పంచులు మరింత అప్పుల పాలవుతున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 7న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సర్పంచులు ఆందోళన చేపట్టారు. నేడు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ అసెంబ్లీలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందజేసేందుకు తాజా మాజీలు సిద్ధమయ్యారు. ఈ మేరకు సంఘం నాయకులు పిలుపునివ్వడంతో వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామాల నుండి తాజా మాజీ సర్పంచులు చలో అసెంబ్లీకి వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ప్రభుత్వము వచ్చే జనవరిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలను నిర్వహించ నున్నందున ఈ లోపే ఈలోపే బకాయి పడ్డ బిల్లు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. నూతన పాలకవర్గాలు ఏర్పడితే తాము చేసిన పనులకు బిల్లులు వస్తాయా అనే సందేహము తాజా మాజీల్లో ఏర్పడింది. ఈ క్రమంలో ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఎక్కువ శాతం మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో మంత్రులు ఎమ్మెల్యేల దృష్టికి సమస్యలను తీసుకెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆశలు పెట్టుకున్న వారికి నిరాశ ఎదురయింది. గత పది మాసాలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తూ ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్ల గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, బిసి సర్పంచులు ఉన్న గ్రామాలలో బిల్లులు నేటికీ చెల్లించక తాజా మాజీలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పదవిలో ఉన్నప్పుడు కొందరు బలహీన వర్గాలు చెందిన సర్పంచులు రాజీనామాలు కూడా చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు, కమ్యూనిటీ హాల్స్, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. సదరు అభివృద్ధి పనులకు నేటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. గ్రామపంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరగనున్నందున బిల్లులుచెల్లించాలని ఆందోళనకు సిద్ధమవుతున్నారు. శక్తికి మించి అభివృద్ధి పనులు చేపట్టారు. గత ప్రభుత్వము అభివృద్ధి పనులు చేపట్టని సర్పంచులకు షోకాజు నోటీ సులు జారీ చేశారు. పలువురు సర్పంచులను సస్పెండ్ కూడా చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు బిల్లులు సక్రమంగా రాక తాజా మాజీ సర్పంచులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు.

## (పి.హెచ్.సి )ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి పూజతో ముందడుగు...

మొదటి పేజి తరువాయి..

వార్త లో కథనం వచ్చినా అతి తక్కువ సమయం లోనే అధికారులు స్పందించడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నిర్మాణ ఏర్పాటుకు ఎట్టకేలకు ముందడుగు పడింది. (పి.హెచ్.సి) భవన నిర్మాణ భూమి పూజ తో నిరీక్షణకు తెర.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం ఎదురుచూస్తున్న బీర్పూర్ మండల ప్రజల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది.ఆదివారం రోజున అధికారులు గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , చేతుల మీదగా (పి.హెచ్.సి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఒక కోటి 43 లక్షల నిధులతో శిలాఫలకం వేసి భూమిపూజ చేసి నిర్మాణ పనుల ప్రారంభించాడానికి ముందడుగు వేశారు. బీర్పూర్ మండల అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తా.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీర్పూర్ మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఈ పదవి ఇంకో నాలుగు సంవత్సరాల వరకు ఉంటుందని అంతలోపు నూతనంగా ఏర్పడిన బీర్పూర్ మండలానికి కావలసిన సౌకర్యాలన్ని కల్పిస్తానని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే మండలానికి ముఖ్యమైన రోల్ల వాగు ప్రాజెక్ట్ అతి త్వరలో పూర్తిస్థాయి నీటిమట్టంతో కలకలాడుతూ ఉంటుందని మరో మూడు నెలల్లో పూర్తిస్థాయి షట్టర్లు ఫిట్టింగ్ చేపిస్తానని తెలిపారు.మారుమూల పల్లెల ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక ఇబ్బంది పదకుడదని ప్రతి సామాన్యులకు వైద్యం అందించే విధంగా ప్రభుత్వం ముందు చూపుతో ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టిందని గతంలో తాళ్ల ధర్మారం, కొల్వాయి గ్రామాలలో సబ్ సెంటర్ ల నిర్మాణం ప్రారంభించామని ఇప్పుడు మండల ప్రజల సౌకర్యార్థం బీర్పూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేస్తున్నామని త్వరలో తుంగూరులో కూడా సబ్ సెంటర్ నిర్మాణం చేపడతామని, ప్రతి ఆడబిడ్డ ఆపరేషన్ లేకుండా పురుడు పోసుకోవాలి అని, వైద్య సిబ్బంది ఆపరేషన్ లేకుండా కాన్పు చేయాలని ఆపరేషన్తో ఆడబిడ్డలకు ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి అని తను కూడా ఒక సీనియర్ డాక్టర్లు కాబట్టి వైద్యానికి సంబంధించిన అనారోగ్య సమస్యలు, మంచి వైద్యం అందకపోతే పడే బాధలు తను ఒక వైద్యునిగా తెలుసుకొని ఆ కష్టాలు ఎవరికీ ఉండకూడదని మంచి వైద్యం పేదవారికి అందించాడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున తను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రంచందర్ రావు, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రామింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, డాక్టరు శివకుమారి, కిషోర్, డి.ఇ మిలిందర్, తహసిల్దార్ ముంతాజ్ బుద్దిన్, డి.టి శ్రీనివాస్, నాయకులు రమేష్, రవి,మహిపాల్ రెడ్డి, రామచంద్రం గౌడ్, అశోక్, మారుతి, శంకర్, గంగాధర్, నరేందర్, సుసిన్, హరీష్, సాగర్, మల్లేష్ మరియు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు మండల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. వార్త కథనానికి మండల ప్రజల కృతజ్ఞతలు... ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి )నిర్మాణం కోసం వార్త కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇంత తొందరగా నిర్మాణ పనులు ప్రారంభించడానికి కృషి చేసినటువంటి వార్తాపత్రిక యాజమాన్యానికి ,బీర్పూర్ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించాలి

*చిన్నగూడూరు,డిసెంబర్8,ప్రభాతవార్త*

మండలం ఏర్పడి అనేక సంవత్సరాలు అవుతున్నందున మండలకేంద్రంలోని శాశ్వత సభ్యత్వ ప్రభుత్వ భవనాలు నిర్మించి మండల అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావలు రాంరెడ్డి అన్నారు. ఆదివారం మరిపెడ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రామచంద్రునాయక్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గునిగంటి కమలాకర్‌లు ఉన్నారు.

## పూర్తిస్థాయిలో పాకాల తైమంది కరార్

### -రైతుల సమక్షంలో తైమంది నిర్ణయించిన ఎమ్మెల్యే

*ఖానాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

జిల్లాలోనే ధాన్యగారంగా పేరుగాంచిన పాకాల సరస్సు రబీ తైమందిని ఆదివారం రైతుల సమక్షంలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాకాల పూర్తి ఆయకట్టుకు త్రాగునీరు అందించేలా తైమందిని కరారు చేశారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు ఐడి అధికారులు రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతుల అభిప్రాయాలను అధికారుల సమక్షంలో అడిగి తెలుసుకొని పాకాల ఆయకట్టుకు పూర్తి మొత్తంలో త్రాగునీరు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 25 నుండి ఆయకట్టుకు సాగునీరు విడుదల చేస్తామని అన్నారు.ఏప్రిల్ 30 వరకు పంట చేతికి వచ్చే విత్తనాలను మాత్రమే సాగుచేసుకోవాలని కోరారు.మే లో ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు.2025లో ఖరీఫ్ నాటికి కాల్వల మరమత్తు పనులు చేపడుతామని అన్నారు.రైతులందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.చివరి ఆయాకట్టు వరకు త్రాగునీరు అందిస్తామని అన్నారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ధాన్యాన్ని తేమ కొలిచే యత్రాలు సరిగా పనిచేయడం లేదని వీటిని వెంటనే మర్చాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఈఈ సుదర్శన్, డీఈ రమేష్, ఎమ్మార్వో కిరణ్ కుమార్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జన్మోహన్ రెడ్డి, వెంకటప్రసాద్, సాగర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం

*ఐనవోలు,ప్రభాతవార్త*

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ ఆదివారం తె లిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్ర కారం పంతిని గ్రామ చింతకుంట క్రా స్ వద్ద ఆటోలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో పా టు వెళ్లి ఆటోను పట్టుకున్నట్లు తె లిపారు.అట్టి ఆటోలో సుమారు రెం డు క్వింటాళ్ల 40 కిలోల బియ్యం ఉండగా స్వాదినపరుచుకున్నట్లు పేర్కొన్నారు.బియ్యం యొక్క వి లువ రూ 4,800 వరకు ఉంటుం దని చెప్పారు.ఆటో డ్రైవర్ గంధం సతీష్ ఉర్సు వరంగల్ సదర్ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు.

### మానుకోట వ్యవసాయ

# మార్కెట్ పాలక మండలి ప్రమాణస్వీకారం

**-ఇందిరమ్మ రాజ్యంలో అందరు సుబిక్షంగా ఉన్నారు**

**-గత ప్రభుత్వంలో చేసిన అప్పులు రూ.7లక్షల 19వేల కోట్లు**

**-ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేర్చాం**

**-అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లు**

**-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



*మహబూబాబాద్,డిసెంబర్8,ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరు సుబిక్షంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని స్థానిక యశోధగార్డెన్‌లో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంత్రి సీతక్క, ఎంపి బలరాంనాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళినాయక్‌తో కలసి హాజరైయ్యారు. మొదటగా జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటిలను అమలు చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం 3లక్షల కోట్లు అప్పులు చేశామని చెప్పారని తీరా ఇప్పుడు లెక్కలు చూస్తే 7లక్షల 19వేల కోట్లు అప్పులు



చేసిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6500కోట్ల వడ్డిలు కడుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతురుణమాఫి చేశామన్నారు. రాష్ట్రంలో 57ఇంటిగ్రెటేడ్ పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండుకళ్లల భావించి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరునెలల్లోనే రైతు రుణమాఫి చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆడబిడ్డలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌లు అందజేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మొదటగా మంత్రులను గజమాలతో సత్కరించారు. కాగా వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంలో చైర్మన్ సుధాకర్, వైస్‌చైర్మన్‌గా మధన్‌గోపాల్ లోయ, డైరెక్టర్‌లు వేంశెట్టి ఏకాంబ్రం, జంగాల నర్సింహరావు, ఆవుల కట్టయ్య, బాదావత్ బిక్కునాయక్, బండి శైలజ, నర్సయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, మల్లయ్య, సులోచన, సయ్యద్ ఖాసిం, రాములు ప్రమాణస్వీకారం చేయగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పోతురాజు రాజు, భూక్య శ్రీను, చిందిరాల జ్ఞానేశ్వర్, బండి వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, గునిగంటి కమలాకర్, సత్యపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, జంగాల విజయ్, తల్లాడ అంబరీష, ఖలీల్, ఆకుల శ్రీను, మురళిధర్‌రెడ్డి, రాంరెడ్డి, ఓంనారాయణ, అంజయ్య, మార్కెట్ డియం వెంకటేశ్వర్లు, కార్యదర్శి షంషీర్, సూపర్‌వైజర్ సంగ రమేష్, అసిస్టెంట్ సూపర్‌వైజర్‌లు అరుణ్‌కుమార్, రవియాదవ్, డేటాఎంట్రీ ఆపరేటర్‌లు ఆంజనేయులు, భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో జనసేన పార్టీలో చేరుతా

**- 26వ డివిజన్ కార్పొరేటర్ మంచికట్ల దయాకర్**

**- జన సేన నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



త్వరలోనే జనసేన పార్టీలో చేరుతానని రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ మంచికట్ల దయాకర్ ప్రకటించారు. జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు ఆధ్వర్యంలో పార్టీ రామగుండం నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం గోదావరిఖనిలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంచికట్ల దయాకర్ మాట్లాడుతూ తాను సినీనటుడు చిరంజీవికి వీరాభిమానినని, గతంలో ప్రజా రాజ్యంలో పని చేసిన అనంతరం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని, అదేవిధంగా కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలిచి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లడం జరిగిందని, ప్రస్తుతం జనసేన అధ్యక్షులు, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పాలన విధానం, ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు తనను ఆకర్షించాయని తెలిపారు. అందుకు తాను కూడా అదే బాటలో నడిచేందుకు పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో త్వరలో చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సమావేశంలో పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యలపై చేసే పోరాటాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మంథని శ్రవణ్, బూస శ్రీనివాస్, రాజశేఖర్, తీగుట్ల నరేష్, తిరుపతి, రవీందర్, మంగా, అనురాజ్, మేకల సంతోష్, పవన్ రెడ్డి, బండారి సంతోష్, ఆశ్రిత్, మనోజ్, అజయ్, సాయి, సత్యనారాయణ, చిరంజీవి, నాగేందర్, కుమార్, సాయి, కుమార్, సాగర్, నవీన్, రవి, అనిల్, శేర్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# వాకర్స్ అధ్యక్షులకు సన్మానం

**- చార్టర్ సర్టిఫికేట్ల ప్రదానం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, సిజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన జెక్కె శ్రీనివాస్ గౌడ్‌లకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జోనల్ గవర్నర్ ఎల్లాగౌడ్ చేతుల మీదుగా సన్మానం చేసి, ఇరువురికి చార్టర్‌లను అందజేశారు. పెద్దపల్లి వాకర్ అసోసియేషన్ల కమిటీ సభ్యులకు, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని వాకర్ అసోసియేషన్లకు చార్టర్ నెంబర్ రాని వారక్ అసోసియేషన్ల మీటింగ్ ఆదివారం అంబేద్కర్ స్టేడియంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇన్నాలేషన్ కార్యక్రమంలో బెల్టు, సుత్తె, చార్టర్ సర్టిఫికేట్లను 303 డిస్ట్రిక్ట్ డబ్ల్యూఐ గవర్నర్ పచ్చిమట్ల ఎల్లారెడ్డి, ఎలెక్టెడ్ గవర్నర్ కె.భారతి, కేబినేట్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రావు, డిప్యూటీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్ గౌడ్, రవీందర్, రమణా రెడ్డి, ట్రెజరర్ రాజు, వెంకట రెడ్డి, కిషన్ రావు, రవీందర్ రెడ్డి, కన్నం శ్రీనివాస్, తిరుపతి, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**20 సంవత్సరాల తర్వాత**

**కలిసిన పాఠశాల స్నేహబంధం**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు బాల్య కాలం లోనే ఉంటాయి. తను చదువుకునే రోజుల్లో చేసే అల్లరి, మధురమైన క్షణాలు, మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపిన పూర్వ విద్యార్థులు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200304లో పదవ తరగతి చదివిన విద్యార్థులు, ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 20సంవత్సరాల తర్వాత, వారు వారి మిత్రులతో, వారి వారి కుటుంబాలతో కలుసుకోవడం జరిగింది. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పూర్వ విద్యార్థులు శంకరి అశోక్, జెల్ల రాజు గార్లకు ఒక నిమిషం పాటు మౌనం పాటించి నివాళి అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి జీవితంలో సాధించిన విజయాలు కష్టాల గురించి చర్చించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చి దిద్దిన గురువులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లంకి రవి, ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రమణయ్య, సుధాకర్ రెడ్డి, నారాయణ, కోహెడ సత్యనారాయణ, ఉపాధ్యాయులు రమేష్, ఎండి. ఖలీలొద్దిన్, గట్టు రమేష్, అన్నపూర్ణ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారితోపాటు ఆఫీస్ సబార్డినేటర్స్ సుతారి ఎల్లమ్మ, కనకయ్య గార్లను కూడా శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుడికందుల దాసు, మొలుగురి రమేష్, అందే చంద్రమోళి, స్వామి, నడి గోట్టు జితేందర్, మట్టెల తిరుపతి, బత్తిని రాజు, జూపల్లి సదానందం, రమేష్, కూన శంకర్, వేముల కిషోర్, బత్తిని స్వప్న, సుధాగోని జ్యోతి, దుస్స ఝాన్సీ, కంతాల గౌరీశా, రజిత, సుమలత, అంజలి, రేణుక, అనిత తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# సల్లంగ సూడు మల్లన్న స్వామి

**-పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు**

గొల్లపల్లి,ప్రభాతవార్త :

కోరిన కోర్కెలు తీర్చే మల్లన్న స్వామి మమ్మల్ని సల్లంగ సూడు అంటూ భక్తుల శరణు ఘోష తో వేడుకున్నారు. దొంగ మల్లన్న (మల్లిఖార్జున స్వామి) జాతరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో జాతర పరిసర ప్రదేశాలు కిక్కిరిసిపోయాయి. ఈ సంద ర్భంగా కొత్త బియ్యం, బెల్లంతో వండిన బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ ఇష్ట దైవానికి భక్తులు బోనాలను సమర్పించారు. అనంతరం క్యూలైన్‌లో వెళ్లి గర్భగుడిలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో మల్లన్న పట్నాలు వేయించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం దండివారం, ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వర్షం పడడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో జాతరలో ఆకుల హిమాన్స్ (2) తప్పిపోయాడు పోలీసులకు సమాచారం అందించడంతో సి ఐ శ్రీనివాస్ ,ఎస్ ఐ చిర్ర సతీష్ ఆధ్వర్యం లో బాబును వెతికి తల్లితండ్రులకు అప్పగించారు. భక్తులకు జాతర లో వైద్య సౌకర్యం,త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు దర్శన సమయం లో ఇబ్బందులు కలుగకుండా ఇ వో విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్టీ కోండూరి శాంతయ్య పర్యవేక్షి స్తున్నారు ఆదివారం సుమారు ఇరవై ఐదు వేలు మంది దర్శనం చేసుకున్నారు టికెట్ల ద్వారా ఆదాయం 72 వేలు వచ్చినట్లు వారు తెలిపారు. పోలీస్ సిబ్బంది వేణు,లక్ష్మణ్ లు ఉన్నారు

## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**వెల్గటూర్, ప్రభాతవార్త, డిసెంబర్ 08 :**



వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట్ గ్రామంలో ఆదివారం పిట్టల రాజమోళి (30) అనే యువకుడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇట్టి ప్రమాదంలో ఇతని తమ్ముడు మల్లేష్, కొడుకు రిశ్వంత్ తీవ్రంగా గాయపడి ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. వారు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల వివరాల ప్రకారం. ఇదే గ్రామానికి చెందిన పిట్టల బీమక్క గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కుటుంబ సభ్యులు మూడో రోజు కార్యక్రమంలో భాగంగా శ్మశానం వద్దకు వెళ్లారు. ఓ వ్యవసాయ బావి వద్ద స్నానం చేస్తుండగా రాజమోళి అతని కుమారుడైన రిశ్వంత్, తమ్ముడు మల్లేష్ విద్యుత్ షాక్ కు లోనయ్యారు. ఈ ప్రమాదంలో విద్యుత్ షాక్ కు గురైన ముగ్గురిని హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో రాజమోళి మృతి చెందారు. మిగిలిన ఇద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు ఇటీవలే అప్పు చేసి ఆటో కొనుగోలు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన మృతితో కుటుంబం వీధిన పడింది. కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**తంగళ్ళపల్లి డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షమీమ్ 46 అప్పుల బాధ భరించలేక సిరిసిల్ల మానేరు వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తాను కుటుంబ పోషణ నిమిత్తం టైలరింగ్ నిర్వహించుకునే వాడు. ఇటీవల తన కుమార్తె షమీమ్ వివాహం చేయగా చిన్న కూతురు సానియా వివాహం ఎలా చేయాలో అని మనస్థాపానికి గురై అప్పుల బాధలు భరించలెక ఆత్మహత్య చేసుకున్నాడని భార్య కౌసర్ తెలిపారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం బ్లూకోర్టు పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న సమయంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పిట్టల వాడలో ఆకస్మికంగా ఓ ట్రాక్టర్ తారసపడగా బ్లూ కోర్టు సిబ్బంది ఆ ట్రాక్టర్ ను ఆపి చెక్ చేయగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం వేణు(35) పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు.

# శ్రీవేద హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

**బుగ్గారం 8 డిసెంబర్ ప్రభాతవార్త:**




జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం జగిత్యాల కి చెందిన శ్రీ వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ కుమార్ యండి , డాక్టర్ శిరీష యండి 250 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది భూదారపు జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నగునూరి నర్సా గౌడ్, మాజీ ఎంపిటిసి నాగునూరి రామ గౌడ్, జంగ శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల నాయకుడు మూల శ్రీనివాస్ గౌడ్ , తాడేపు ప్రేమ్ కుమార్, భారతపు మహేష్, సయ్యద్ సామిద్, నగునూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఉద్యమ సంఘాల నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త:



మున్నూరు కాపు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి తల్లి రాజుబాయి అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి చెందింది. ఆయన కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ లు గంగారెడ్డిని పట్టణంలోని ఆయన నివాసంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట నాయకులు బొల్లారం అరుణ్ కుమార్, శనిగారపు రాజేష్, శ్యామ్ లు వున్నారు.

## వందేళ్ళ చరిత్ర సిపిఐ పార్టీది

**-జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

ఓదెల ప్రభాతవా ర్త



భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం తోపాటు ఓదెల మండల కార్యదర్శి కొడెం స్వామి పిలుపునిచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈరోజు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిన,పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన, కార్మికులకు కష్టం కలిగిన ఈరోజు వారి తరఫున నిలబడే పోరాడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అదేవిధంగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కావాలని గాని, రేషన్ కార్డుల కోసం గానీ పింఛన్ల కోసం గానీ రైతు భరోసా కోసం గానీ రైతు రుణమాఫీ కోసం గాని గొంతు విప్పి ప్రశించేగలిగేది, మాట్లాడేది, కేవలం ఎర్రజెండా నాయకులేనని వారు గుర్తు చేశారు, ఆ ఎర్రజెండా నిరంతరం వర్ధిల్లాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన జరపాలని ఇంటింటికి సిపిఐ ప్రచారాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో 2025 సంవత్సరం పార్టీ సభ్యత్వాన్ని ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లెగట్టయ్య మాజీ మండల కార్యదర్శి రంగు శంకర్ గౌడ్, హరిపురం శాఖ కార్యదర్శి తుమ్మల సదయ్య, పొత్కపల్లి శాఖ కార్యదర్శి సమ్మెట నాగేందర్, తో పాటు పలువురు సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ఆకేరు ఆనకట్ట ధ్వంసం

**చిన్నగూడూరు,డిసెంబర్8,ప్రభాతవార్త**

గత ఆగస్టు నెలలో కనీవిని ఎరుగని అత్యధిక వర్షాపాతం నమోదు కావడంతో ఎన్నడూ లేనివిధంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు తెగిన చెరువులు, కుంటల వలన ఆకేరు వాగుకు ఎన్నడూ లేని విధంగా భారీ వరద సంభవించడంతో రైతుల పొలాలు నీట మునుగడమే కాకుండా వందల ఎకరాల సాగుభూమి సాకుకు పనికిరాకుండా కోట్టుకపోయి తీవ్ర నష్టం వాటిటిల్లిందని తెలిపారు.

**-ధ్వంసమైన ఆనకట్ట:** మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలకు జిల్లాలో తెగిన చెరువుల వలన మండలకేంద్రంలోని ఆకేరువాగుపై నిర్మించబడిన ఆనకట్ట తీవ్రంగా దెబ్బతిన్నది. దీని కింద వందల ఎకరాల సాగుభూమి సాగుకోసం అప్పటి ప్రభుత్వాలు ముందుచూపుతో ఇరువైపులా కాలువలతో నిర్మించడం జరిగిందనర్నారు. ఆనకట్టు తన రూపాన్ని కల్పోయింది. పంటపొలాలకు నిరందించడానికి ఆకేరువాగుకు ఉన్న ప్రధాన కుడికాలువ వరద ఉదృతికి గండిపడి నీరు మొత్తం వెళ్లిపోతుంది. కాలమై కరువైనట్లు కొన్నిరోజుల్లో ఆ గండి పూడ్చుకపోతే నీరుమొత్తం వెళ్లిపోయి ఏడాని రూపం దర్శనమిస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి మరల్చి పునర్నిర్మాణం చేయాలని రైతులు కోరారు. వంతెన రహదారి మార్గం పూర్తిగా కొట్టుకపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు.

## ప్రారంభమైన గురు చరిత్ర పారాయణ మహా యజ్ఞం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని రెండవ షిరిడిగా పేరుగాంచినశ్రీ సాయిరామ దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నేటి ఆదివారం నుండి ఈ నెల 15 తేదీ ఆదివారం వరకు సామూహిక గురు చరిత్ర పారాయణ మహా యజ్ఞం ఘనంగా ప్రారంభమైంది. ఈ మహా యజ్ఞంలోభాగంగా మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహావాచనము, గోపూజ, పంచగవ్య ప్రాచనము అష్టోత్తర శత (108) కలశ స్థాపన, లక్ష్మీ సమేత దత్తాత్రేయ స్వామి వారి అష్ట కలశ స్థాపన వాస్తు యోగిని నవగ్రహ మంటపారాధన, లక్ష్మీ గణపతి హోమము చేపట్టారు. ఈ దత్తాత్రేయ స్వామి వారి హోమము వారం రోజులు నిర్వహించబడుతుందని, 108 మంది భక్తులచేసామూహిక గురు చరిత్ర పారాయణం ప్రారంభం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి కాంతా రెడ్డి, రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ కు సన్మానం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదం వినోద్ యాదవ ను రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఛైర్మెన్ మానాల మోహన్ రెడ్డి గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, రైతులకు అండగా నిలువాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతుల సంక్షేమం సాధ్యపడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కథలపూర్ మండల అధ్యక్షులు కయితి నాగరాజు, రుద్రంగి జలపతి, రాజు, నాయకులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

భీమారం, ప్రభాతవార్త:



మండలంలోని గోవిందారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య తల్లి తోకల నర్సు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి సాయం

ప్రభాతవార్త, రేగొండ :

ఇటీవల అనారోగ్యంతో చెందిన మృతుని కుటుంబాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలేరావ్ మనోహర్ రావు పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన తనువుల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయనకు కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు భలే రావు మనోహర్ రావు పరమర్శించారు. మిత్రుల కుటుంబాన్ని ఓదార్చి, 25 కేజీల బియ్యం, వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఉమ్మడి రేగొండ మండలం యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా అయ్యప్ప అష్టాదశ కలశ పూజ అన్న ప్రసాద వితరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అయ్యప్ప దేవాలయ ఉపాధ్యక్షులు తులసి కృష్ణ స్వామి 18వ దీక్ష సందర్భంగా అయ్యప్ప అష్టాదశ కలశ పడిపూజ వైభవంగా నిర్వహించారు. అరటి చెట్లతో మండపాలు వేసి, పూలతో అందంగా అలంకరించగా, ఆలయ ప్రధాన అర్చకులు రాముశర్మ వైదిక నిర్వహణలో అయ్యప్ప స్వామికి పంచామృతాలతో, అభిషేకార్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. 18 దీక్ష సందర్భంగా తులసి కృష్ణ దంపతులకు అష్టాదశ కలశాలతో మంగళ స్నానాలు శాస్రోక్తంగా నిర్వహించి, అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి ధర్మ దండం, నారికేళ చెట్టును అందజేశారు.ఈ పడిపూజ సందర్భంగా దేవాలయ అభివృద్ధి పనులకు తనవంతుగా రూ. 25వేల 116లను తులసి కృష్ణ, ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి శ్రీరాముల శ్రీనివాస్రమ రూ. 21వేల 116, నాగుల పేట గ్రామానికి చెందిన ఉప్పరపెల్లి నాగరాజునవ్య దంపతులు రూ. 21వేల 116 లు సమర్పించారు. ఈ మహా పడిపూజ లో పాల్గొన్న భక్తులకు, స్వాములకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమిషకవి నాగరాజు, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, గెల్లె శ్రీనివాస్, చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు మరిపెల్లి రవి గౌడ్, అయ్యప్ప దీక్షా పరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం మనందరి బాధ్యత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేదిద్దామని, ప్లాస్టిక్ నిషేధం మన అందరి బాధ్యతని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం వార్డులో పలు మహిళా సంఘాల సభ్యులకు జుట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు వాడడం వల్ల మనిషికి ఎంతో నష్టం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ భూమిలో ఉండిపోయి రాబోయే రోజుల్లో అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించాలని కోరారు. ఏ వస్తువుకు వెళ్లిన మన ఇంటి నుండే బట్ట సంచులను కానీ జుట్ బ్యాగులను తీసుకెళ్లాలని కోరారు. ఇండ్లల్లో నీ చెత్తను రోడ్డుపైన మురికి కాలువలలో వేయకూడదన్నారు. తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆధ్వర్యంలో వచ్చే చెత్త బండికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పి పావని, మహిళా సంఘాల ప్రతినిధులు గుడిసెల తుక్కమ్మ, కాశమ్మ బలిజ లావణ్య తదితరులు ఉన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీ కరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉపాధ్యా యులు ఉద్యోగులు ఈనెల 10 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెకు ఏఐటియుసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు.. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్.. ప్రకటించారు

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-నాణ్యత ప్రమాణాలు పాటించాలి -అధికారుల ప్రతిరోజు పరిశీలించాలి -పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే చర్యలు

**- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు నాణ్యత తో త్వరగా పూర్తి

చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,100 కోట్ల తో అభివృద్ధి ప్రతి పాదనలు పంపగా ముఖ్యమంత్రి నిదులు మంజూరుకు హామీ ఇచ్చారని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . పేర్కొన్నారు జగిత్యాల పట్టణ 41వ వార్డులో 10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ లు భూమి పూజ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి ఎన్నో నిధులు కేటాయించిందని అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూ షణం, స్థానిక కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, ఏ ఈ శరన్, వార్డు నాయకులు నారాయణ,పెద్దింటి రాజు, మల్లేష్,రమేష్, మనోహర్, గంగారాం, దేవయ్య, మర్రిపెల్లి శ్రీనివాస్,కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు,పంబాల రాం కుమార్,చుక్క నవీన్, బోడ్ల జగదీష్,నాయకులు దుమాల రాజ్ కుమార్,డిష్ జగన్,గిరి,పవన్,వెంకన్న,వార్డు ప్రజలు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కేంద్ర ప్రభుత్వబాధ్యత

**- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం**

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రైతులకు రుణమాఫీ చేసే విషయంలో ఒక రాష్ట్రానికే బాధ్యత ఉంటుందా..? కేంద్రానికి బాధ్యతలేదా అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూపీఏ హయంలో రుణ మాఫీ విషయంలో కేంద్రమే బాధ్యత తీసుకుందని కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం తన భాత్యతల నుంచి తప్పుకుంటుందని ఆయన విమర్శించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణా తల్లి విగ్రహం రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా రూపొందించారని దాని స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బిడ్డను పోలి ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. ఆదివారం జీవన్ రెడ్డి జగిత్యాలలోని ఇందిరభవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలుతెలియజేశారు.దేశంలో ఎక్కడ లేని విధంగా 200ల యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 500లకే సిలిండర్ పంపిణీ చేయడం జరుగుతుతుందన్నారు. ఈ పథకాల అమలుకు కోసం పది వేల కోట్లు రాష్ట్రం ప్రభుత్వం రాయితీ వెచ్చించిందని జీవన్ రెడ్డి వివరించారు.తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో భారాస మిర్శలు తగవన్నారు. తెలంగాణ తల్లి అనేది సామాన్యుల తల్లి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూళ్లల్లో సొంత భవనాలు కట్టించే కార్యక్రమం చేపట్టిందన్నారు. రైతులు పండించి నసన్న రకం వరికి మద్దతు ధరతో పాటు 500ల బోనస్ ఇస్తున్న రాష్ట్రం ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో ను ఇవ్వడం లేదన్నారు.మహిళా సంక్షేమం కోసం తెలంగాణా రాష్ట్రంలో ఎన్నో అమలు చేస్తున్నామని దేశంలో మీరెక్కడైన అమలు చేస్తున్నారా అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ చెప్పాలని జీవన్



రెడ్డి ప్రశ్నించారు.క్రిషి విజ్ఞాన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పూర్తి నిర్వహణ చేస్తుందని చెబుతూ ఈ విజ్ఞాన కేంద్రాన్ని జగిత్యాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ ,జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జున్ను రాజేందర్, జిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షులు బీరం రాజేష్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్,గుండా మధు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, నాయకులు గాజుల రాజేందర్, ధర రమేష్ బాబు, ఎన్నం మదూకర్ రెడ్డి, నల్ల స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6 గోల్డ్ మెడలు సాధించిన జగిత్యాల్ వీర కుంపు అకాడమీ విద్యార్థులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త



లక్షట్ పేట్ లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి కుంపు టోర్నమెంట్లో 6 గోల్డ్ మెడలు సాధించిన జగిత్యాల్ వీర కుంపు అకాడమీ విద్యార్థులు ఇది కుంపు మాస్టర్ వెంకటేశ్వర్ గారి కఠోర శిక్షణతో సాధించడం జరిగినది విద్యార్థుల స్పారింగ్లో 3 గోల్డ్ కటాల్లో 3 గోల్డ్ సాధించడం అయినది విద్యార్థుల పేర్లు (మనుప్ కుమార్ ఒక గోల్డ్ స్పారింగ్ మరియు గోల్డ్ ఇన్ కట అలాగే బుర్ర కనిష్క ఒక గోల్డ్ ఇన్ స్పారింగ్ ఒక గోల్డ్ ఇన్ కట అలాగే మన్విత ఒక గోల్డ్ ఇన్ స్పారింగ్ ఒక గోల్డ్ కట లో సాధించింది. దీని వెనక కుంపు మాస్టర్ వెంకటేశ్వర్లు గారి కఠోర శ్రమ దాగుంది.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

**- తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్య**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాద్ రావులు డిమాండ్ చేశారు ఆదివారం తపస్ జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక గీతా గ్రంథాలయంలో జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న 4 డి. ఏ లను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు తమ అవసరాలకు దాచుకున్న జిపిఎఫ్ సంపాదిత సెలవుల మొత్తాలు రిటైర్మెంట్ బెన్ఫిట్లు మెడికల్ రియంబర్స్మెంట్ తదితర బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్నాయి అన్నారు వెంటనే మంజూరు చేయాలని కోరారు.. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేంద్ర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేయాలన్నారు ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన పి. ఆర్. సి. ని వెంటనే మంజూరు చేయాలన్నారు .. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్ జిల్లా ప్రచార కార్యదర్శి జివి రామక్రిష్ణ మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పాల్గొన్నారు...



# జగిత్యాల వార్త



## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి డెలిగేట్ సుజిత్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కాంగ్రెస్ నాయకులు పీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం నూతన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించిన జిల్లా నియోజకవర్గ పట్టణ మండలాల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శిలు వివిధ ఉప అధ్యక్షులు వివిధ హోదాలో విజయం సాధించిన యూత్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు

## షిరిడిసాయిబాబా మందిరంలో 108 మంది భక్తులతో దత్త పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం కృష్ణ నగర్ లోని శ్రీ షిరిడిసాయిబాబా మందిరంలో 108 మంది భక్తులతో దత్త పారాయణం ప్రారంభమైంది. ప్రముఖ వేద పండితులు తీగుళ్ల విషు శర్మ గారు, మరియు ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్ నాగుల కిషన్ గౌడ్, మారకైలాసంసామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ,టి. రవిచంద్ర, రామ్ కిషన్ రావు, గంగాధర్, కడలి రామకృష్ణారావు, మారుతి రావు, సిరిపురం రాయలింగం తదితరులు పాల్గొన్నారు.

## గురువులను సత్కరించుకోవడం మహా భాగ్యం

**- డా అట్ల శ్రీనివాస్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గురువులను సత్కరించుకోవడం మహా భాగ్యం అని డా అట్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 8 తేది ఆదివారం రోజు మైసూర్ లోని కర్ణాటక రాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ సైన్స్ భవన్ లో ఫుడ్ సైన్స్ మరియు న్యూట్రిషన్ విభాగంలో 202122 బ్యాచ్ కు చెందిన క్లినికల్ న్యూట్రిషన్ మరియు డైటెటిక్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సమావేశంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ డా సి అనిత, ప్రొఫెసర్ లు డా హేమలత, డా కృష్ణ రాజ్ మరియు డా గౌతమ్ లను డా అట్ల శ్రీనివాస్ రెడ్డి శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృదేవోభవ.. పితృదేవోభవ.. అంటూ తల్లిదండ్రుల తర్వాత గురువును దైవంగా భావిస్తుంటాం. విద్యార్థి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి ఎదుగుదలలో గురువుల పాత్ర ఎనలేనిది. విద్యాబుద్ధులు నేర్పించే క్రమంలో గురువులు విద్యార్థులతో జ్ఞాన మార్గం వైపు నడిపిస్తారు. శిక్షణతో మెరుగులద్ది ఉన్నత స్థాయికి చేర్చిన మహోన్నత వ్యక్తి గురువు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆయుర్వేద, హోమియోపతి, నేచురోపతి డాక్టర్లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు జ్యోతక్క సేవలు మరువలేనివి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



పట్టణ అభివృద్ధికి మూల స్తంభాలైన మాజీ శాసనసభ్యులు కొమిరెడ్డి రాములు, జ్యోతక్క దంపతులిరువురుని అనతి కాలంలోనే కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నామని పట్టణంలోని 23వ వార్డు ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్ల యాదవ్, ఎండి రైసోద్దీన్ ల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటు చేసిన మాజీ శాసన సభ్యురాలు స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క సంస్మరణ సభ లో పలువురు మాట్లాడుతూ.. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వారి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలను చైతన్యపరిచి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ప్రోత్సహిస్తూ.. అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. పార్టీలకతీతంగా కోరుట్ల నియోజకవర్గంలో రాజకీయంగా ఎదిగిన ఎందరో తమ రాజకీయ గురువులు కొమిరెడ్డి రాములు జ్యోతక్కలనే సంబోధిస్తుంటారని పేర్కొన్నారు. మెట్పల్లి ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలతో వ్యక్తిగత అనుబంధం ఉన్న కొమిరెడ్డి రాములు, జ్యోతక్కలను అనతి కాలంలోనే కోల్పోవడం తమ దురదృష్టకరమంటూ వార్డు ప్రజలు భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టిలింగం నాయకులు గుంటుక విష్ణు, మానుకల గంగాధర్, బత్తుల లక్ష్మణ్, కౌన్సిలర్ యామరాజయ్య తదితరులు జ్యోతక్క రాములు చేసిన సేవలను , కొనియాడుతూ.. వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఈ సభకు విచ్చేసిన కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తన తల్లి జ్యోతి దేవితో ఈ వార్డును సందర్శించినప్పుడు ప్రజలకు తమ కుటుంబంతో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని దగ్గరగా చూశానని అలాగే తమ తల్లి జ్యోతక్క.. మహిళా హక్కుల కోసం 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాడిన విధానాన్ని అక్కడి వార్డు ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ సమావేశానికి విచ్చేసిన 300 మంది మహిళలకు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లు తమ చేతుల మీదుగా హాట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు జెట్టి లక్ష్మణ్, కాజా అజీమ్, వంగ వేణు, భాస్కర్, రిజ్వాన్, వసీం, తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యాన్ని చాటుకున్న ముస్లిం సోదరుడు

మెట్‌పల్లి అర్బన్ ,ప్రభాతవార్త :

కుల,మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు ఆదివారం పట్టణంలో స్వాముల సన్నిధిలో అన్నదానం చేసి, ముస్లిం సోదరుడు ఖుతుబ్ పాషా మత సామర్యాన్ని చాటుకున్నాడు. మెట్ పల్లి పట్టణంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి అందరికి ఆదర్శంగా నిలించాడు మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా. మెట్ పల్లి పట్టణంలోని టీపీసీసీ డెలికేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిథ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు పలువురు అయ్యప్ప స్వాములకు, భక్తులకు కులమతాలకు అతీతంగా పాషా దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనుకుంటున్నానని, ఆ కోరిక నేడు నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు అయ్యప్ప స్వాములు. మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు.. ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, కల్లెడ గంగాధర్ సాగర్ అమ్ముల పవన్, భరత్, మహబూబ్, అన్వర్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## శరీరదానానికి ముందుకు వచ్చిన ప్రధానోపాధ్యాయ దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.




పదవీ విరమణ రోజున శరీరదానానికి ముందుకు వచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు ప్రధానోపాధ్యాయ దంపతులు. పెద్దపల్లి మండలంలోని గుర్రంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేదునూరి కనకయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నూతన ప్రధానోపాధ్యాయులు సుమిత్ర అధ్యక్షతన జరిగింది. పదవీ విరమణ సందర్భంగా శరీర దానానికి పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయ దంపతులు నేదునూరి కనకయ్య రేణుక ముందుకు వచ్చారు. శరీర దానానికి ముందుకు వచ్చిన వారిని జ్ఞాపిక, గ్రీన్ గిఫ్ట్‌తో ఘనంగా సత్కరించారు. కాగా పదవీ విరమణ సందర్భంగా శరీర దానానికి ముందుకు వచ్చిన ప్రధానోపాధ్యాయ దంపతులు నేదునూరి కనకయ్య రేణుకలను సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ఎంఇఓ సురేంద్ర కుమార్, ఆగయ్య, పిఎసిఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోచయ్య, ప్రధాన కార్యదర్శి పరశురాములు, ఉపాధ్యక్షులు రాజనర్సు, జడ్పిహెచ్ఎస్ గుర్రాంపల్లి హెడ్ మాస్టర్ జానకి, మాజీ ఎంపిటిసి తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, చిన్ననాటి స్నేహితులు నర్సయ్య, రాజయ్య, ఎర్రన్న, కిష్టయ్య, ప్రధానోపాధ్యాయ దంపతుల నేదునూరి కనకయ్య రేణుక కుమారుడు శివ కుమార్, కూతురు, అల్లుడు సృజన, అనిల్, సోదరులు రాజమల్లయ్య, రాజవీరు, అమ్మ ఎల్లవ్వ, అత్తమ్మ లక్ష్మి, బంధుమిత్రులున్నారు.

## పూలే, అంబేద్కర్ జ్ఞానమాల ఉపయోగపడుతుంది

### - రిటైర్డు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.రాజయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

దళిత, అణగారిన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా చైతన్యవంతులు కావడం కోసం మహాత్మ జ్యోతి రావు పూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జ్ఞాన మాల ఉపయోగపడుతుందని రిటైర్డు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.రాజయ్య, గాంధీ డిగ్రీ కాలేజీ లెక్చరర్ ఆర్నకొండ వెంకటేశ్వర్లు అన్నారు. జ్ఞాన మాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోదావరిఖని వన్‌టౌన్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతి రావు పూల విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధుల దిశానిర్దేశంలో బాబా సాహేబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు గురువైన మహాత్మ జ్యోతి రావు పూలే పేరిట ప్రతి వారం పూలే, అంబేద్కర్ జ్ఞాన మాల నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్యవర్గ సభ్యులు ఇరుగురాళ్ల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, జిల్లా కో కన్వీనర్లు ఆకునూరి బాలంకూస్, గద్దల శశిభూషణ్, పెరిక రవి, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి మారపల్లి రవి కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈదునూరి రాజేశ్వర్, ఎండి.నవాబ్, రామగిరి శ్రీనివాస్ తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



## రైతులు సన్నరకం వరి సాగుకు మొగ్గు చూపాలి

### -మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



యాసంగి లో రైతులు సన్న రకం వరి సాగుకు మొగ్గు చూపాలని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పేర్కొన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు సన్నరకం ధాన్యాన్ని పండించి రూ. 500 బోనస్ పొందాలని రైతులను కోరారు.బోనస్ విషయంలో రైతులు ఎలాంటి సందేహం లేకుండా సన్నవడ్లు సాగుచేయాలని, సన్నవడ్ల కు బోనస్ నిరంతరం కొనసాగే పక్రియ అని ,డిమాండ్ ఉన్న సన్నవడ్లను సాగుచేసి లాభసాటి దిగుబడులు పొందాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందేమారుతీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుత్ బుద్దీన్, జాఫర్, కాటి పెల్లి మహేష్, గోల్కొండ ప్రవీణ్,అమ్ముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధం మెరుగుకు చర్యలు

### - మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలో పారిశుద్ధం మెరుగుకు చర్యలు చేపడుతున్నామని, పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 1 నుండి 9 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెంకట్రావుపేటలో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషన్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో ఉన్న మురికి కాలువలు, మెయిన్ డ్రైనేజీలను శుభ్రపరచడం జరుగుతుందని,చెత్తను ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయించబ డుతుందని తెలిపారు. ప్రజలు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిలో వెలువడే తడి చెత్త, పొడి చెత్తను మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని కోరారు. ప్రజలందరూ చెత్తను రోడ్డు మీద గాని ఖాళీ ప్రదేశంలో వేయకుండా అపరిశుభ్రం చేయరాదని మున్సిపల్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు విష్ణు , రత్నాకర్ , ముజీబ్, నిజాం ,అశోక్, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయికి ఖోఖో,కబడ్డీ జట్ల ఎంపిక

ఇనుగుర్తి,డిసెంబర్ 8, ప్రభాతవార్త

ప్రజాపాలన విజయోత్సవాల్లో బాగంగా మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో నిర్వహించిన సిఎం కప్ పోటీలలో కబడ్డీ,వాలిబాల్‌లో మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆదివారం పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న అభినందించిన జిల్లా,రాష్ట్రస్థాయిల్లో రాణించాలని,క్రీడా విద్యార్థులకు తనస్వంతఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జి వెంకన్న,పిడి తాళ్ళ ప్రణయ్,సీనియర్ క్రీడాకారులు కావటి రవి,కూటి కంటి కిరణ్,మల్లంపల్లి అనీల్ కుమార్,ప్రణయ్.వీరరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలిలో పట్టబద్రుల గొంతుకనవుతా

**- ఉమ్మడి పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః





పట్టబద్రులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని వారి సమస్యలను పరిష్కరించే దిశగా శాసనమండలిలో గొంతుకనవుతానని ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్)ప్రసన్న హరికృష్ణ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు స్థానిక కొండా లక్ష్మణ్ బాపుజీ జంక్షన్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో హరికృష్ణ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితం ద్వారా ఉద్యోగుల సమస్యలు తెలుసని,అలాగే గత 18 సంవత్సరాలుగా పోటీ పరీక్షల నిపుణునిగా నిరుద్యోగుల జీవితంతో ముడిపడి ఉన్న నాజీవితం రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పట్టభద్రులకు న్యాయం చేస్తూ, వారి గొంతుకగా శాసనమండలిలో ప్రతిధ్వనించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.సిపిఎస్ పెన్షన్ విధానం చాలా అన్యాయమని ,కుటుంబానికి అండగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగి అకారణంగా చనిపోతే ఆ ఉద్యోగి కుటుంబానికి పెన్షన్ రూపంలో కనీస ఆర్థిక భద్రతను ఇవ్వలేని సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ తీసుకోవడం ఉద్యోగుల హక్కు అని వారి న్యాయమైన డిమాండ్ పట్ల నేను పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎప్పటి కప్పుడు ఉద్యోగులకు చెల్లించే కరువు భత్యం, కరువు భృతులను కూడా ఏళ్లకేండ్లు చెల్లించక పోవడం హేయమైన చర్యగా పెర్కొన్నారు. ఇలాంటి విషయాలపై శాసన మం డలిలో బలంగా తన గొంతు వినిపిస్తానని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ ఇస్తూ కాలపరిమితి లోపల ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని, వారికి ఎలాంటి అనుమానాలు లేకుండా ప్రశాంతంగా చదువుకునే పరిస్థితి ఉండాలన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టువంటి ఉపాధ్యా యులు ,అధ్యాపకుల కుటుంబాలు చెల్లా చెదురయ్యా యని అలాంటి పరిస్థితి తలెత్తకుండా ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. జీవో నెంబర్ 317 మరియు జీవో నెంబర్ 46 ద్వారా నష్టపోయిన ఉద్యోగులు మరియు నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. విద్య విజ్ఞానం పంచే గ్రంథాలయాలు సామాజిక పరిణితికి దేవాలయాలుగా నిలుస్తాయని అలాంటి దేవాలయాలను పునరుత్తేజం చేసే యజ్ఞంలో తాను భాగమవుతానని ప్రసన్న హరికృష్ణ తెలిపారు. శాసనమండలి అనేది విద్యావంతులు, మేధావులు, వివిధ రంగాలలోని నిపుణులను ఎన్నుకోవడం ద్వారా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలలో వారికి భాగస్వామ్యం కల్పించాలని సదుద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని రాజకీయ నిరుద్యోగులకు పునరావాసంగా మార్చకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పించనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఆకునూరి శంకరయ్య, సి రామరాజు, శ్రీనివాసరావు, వంగ వంశీకష్ణ, శ్రీనివాస్, ఆది మల్లేశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా వలస సంఘాల ఐక్యవేదిక డైరెక్టర్‌గా మంద భీంరెడ్డి ఎన్నిక

**- 27 దేశాలలో 200 సంఘాలతో నెట్వర్క్ కలిగిన ఎంఎఫ్ఏ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



గత ముప్పయి ఏళ్లుగా అంతర్జాతీయ వలస కార్మికుల హక్కుల కోసం పనిచేస్తున్న మైగ్రంట్ ఫోరం ఇన్ ఏసియా (ఎంఎఫ్ఏ) అనే ప్రముఖ సంస్థకు బోర్డు అఫ్ డైరెక్టర్ గా తెలంగాణకు చెందిన ప్రముఖ వలస కార్మిక నేత మంద భీంరెడ్డి ఎన్నికయ్యారు. థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్ లో శనివారం సాయంత్రం జరిగిన ఎంఎఫ్ఏ సర్వ ప్రతినిధి సభలో ఈ ఎన్నికలు జరిగాయి. ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అనే సంస్థకు భీంరెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు. తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, దక్షిణ ఆసియా నియోజకవర్గాల నుంచి ఇద్దరు చొప్పున ఆరుగురు డైరెక్టర్ లు ఎన్నికయ్యారు. త్వరలో వీరి నుంచి ఒకరిని చైర్మన్ గా ఎన్నుకుంటారు. ఈ కమిటీ కాల పరిమితి రెండు సంవత్సరాలు. ఆసియా పసిఫిక్ లోని 27 దేశాలలో 200 పై చిలుకు సంస్థలకు ఎంఎఫ్ఏ ప్రాతినిధ్యం వహిస్తోంది. మైగ్రెంట్ ఫోరం ఇన్ ఆసియా అనేది... వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు సామాజిక న్యాయం కోసం... అట్టడుగు గ్రామ స్థాయిలో పనిచేసే (గ్రాస్ రూట్స్) సంస్థలు, కార్మిక సంఘాలు, విశ్వాస ఆధారిత సమూహాలు (ఫేత్ బేస్డ్ ఆర్గనైజేషన్స్), వ్యక్తిగత హోదాలో పనిచేసే న్యాయవాదుల నెట్వర్క్ తో పని చేస్తుంది. 1994 నుండి ఎంఎఫ్ఏ ఆసియాలో బలీయమైన వలసదారుల హక్కుల నెట్‌వర్క్‌గా అభివృద్ధి చెందింది.

# రివర్స్ మార్టిగేజ్ సీనియర్ సిటీజన్లకు వరం

**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త డిసెంబర్ 8:**



సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీని యర్ సిటీజన్స్ అస్సోసియేషన్ కౌన్సెలింగ్ సమావేశ మందిరంలో ఖరివర్స్ మార్టిగేజ్ ఖ అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ద తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట పట్టా ఉన్న ఆస్తిని, బ్యాంకు లో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు. ఆ వయోదికులయిన తల్లి దండ్రులు బతికున్నం తవరకు తగు పోషణ ఖర్చులు ఆ బ్యాంకు ద్వారా పొందే వీలుందని,ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని ,ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు,వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అంద జేస్తారని తెలిపారు..ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయం గా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సి న అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,, కోశాధికారి వేల్పుల ప్రకాష్ రావు,నాయకులు సింగం భాస్కర్, యాకూబ్ హుస్సేన్, డివిజన్ల, మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# పల్లెల అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

**తంగళ్ళపల్లి,డిసెంబర్ 8,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్,భరత్ నగర్ గ్రామాల్లో ఎస్డీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన నాలుగు హైమాస్ లైట్లను సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్ తో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోని ప్రారంభించారు.ఈ సందర్భంగా టోని మాట్లాడుతూ ప్రజా పాలనలో పల్లెల అభివృద్ధితో పాటు,ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి అనేక నిధులను కేటాయిస్తున్నారని పేర్కొన్నారు.ఈ నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,కేకే మహేందర్ రెడ్డి లకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భాను,యూత్ నాయకులు నాగరాజు,యూత్ కాంగ్రెస్ జిల్లా వైఎస్ ప్రెసిడెంట్ రాజు,బైరినేని రాము,భరత్ గౌడ్,మల్లేష్ యాదవ్, తిరుపతి గౌడ్ నరేష్ వెంకట్ మాధవ రెడ్డి,హరీష్, రమేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సీఎం కప్ క్రీడలు

**తంగళ్ళపల్లి,డిసెంబర్ 8,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్,చింతల్ తాన గ్రామాల్లో సీఎం కప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.అనంతరం సీఎం కప్ క్రీడల్లో భాగంగా వాలీబాల్ పోటీల్లో గెలిచినా క్రీడాకారులకు బహుమతులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి,మెడకొక్కల చరణ్ యాదవ్,బాలసాని శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ గంగాధర వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాక ప్రెసిడెంట్ దువ్వాసి దేవరాజు,ఆకుల పర్శరాం,కరుణాకర్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**తంగళ్ళపల్లి,డిసెంబర్ 8,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ క్రీడా ఉత్సవాలలో సిరిసిల్ల అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.సీఎం కప్ పోటీల ద్వారా గ్రామీణ క్రీడాకారులలో ఉన్న నైపుణ్యం బయటకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# లక్షలు వెచ్చించారు... లక్షణంగా వదిలేశారు

-నిరుపయోగంగా మాంసం విక్రయ కేంద్రం

-వ్యర్థాలు ఇష్టా రాజ్యాంగ పడేయడంతో అనారోగ్యాల బారిన పడుతున్న కార్మిక కుటుంబాలు

- పట్టించుకోని సింగరేణి అధికారులు

రామగిరి ప్రభాతవార్త :

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సింగరేణి కార్మిక కుటుంబాల సౌకర్యార్థం లక్షలు వెచ్చించి నిర్మించిన మాంసం విక్రయ కేంద్రం ఆరు సంవత్సరాలనుండి నిరుపయోగంగా పడివుంది. సెంటినరీ కాలనీ లో ఉన్నటువంటి చికెన్, మటన్, చేపల షాపుల సంఖ్య ఎక్కువ ఉండడం, వాటి వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడేయడంతో ఇటీవలే వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీంతో ప్రజలు బయటకు రావాలంటే, రోడ్లపై తిరగాలంటే భయపడు తున్నారు. మాంసం వ్యర్థాలతో కూడా అనారోగ్యాల బారిన పడుతు న్నారు. ఇప్పటికైనా ఇప్పటికే నిర్మించి ఉన్నటు వంటి మాంసం విక్రయ కేంద్రాన్ని వాడుకలోకి తీసుకురావాలని, కార్మిక కుటుం బాలు, ప్రజలు కోరుకుంటున్నారు. అన్ని శాపులు ఒకే దగ్గర ఉండడం వలన ప్రజలకు సులువుగా ఉండడం తో పాటు వ్యర్థాలన్నీ ఇష్టారాజ్యంగా పడేయకుండా ఒక్క చోటనే డంప్ చేసుకుంటారు. దీతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగవు. ఆహారం దొరకక వీధి కుక్కల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉంది. మాంసం విక్రయ కేంద్రం వాడుకలో లేక



పోవడంతో గోడలు పగిలిపోయి, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఇప్పటికైనా కార్మిక కుటుంబాలకు సులువైన విధంగా నాణ్యమైన ,స్వచ్ఛమైన మాంసం దొరికే విధంగా, మాంసం విక్రయ కేంద్రాన్ని మరమ్మ తులు చేపట్టి, పిచ్చి మొక్కలను తొలగించి దాన్ని వాడుకలోకి తీసుకురావాలని ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని సింగరేణి యాజమా న్యాన్ని వేడుకుంటున్నారు.

# టీ ఫైబర్ ద్వారా ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు అందిస్తాం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

- అడవీ శ్రీరాంపూర్‌లో టీ ఫైబర్ యాప్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.



టి ఫైబర్ ద్వారా ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు అందిస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హైదరాబాద్‌లో టీ ఫైబర్ యాప్‌ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడవీ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఐటి పరిశ్రమల శాఖ రాష్ట్రంలో 7592 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్డ్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక ప్రతి ఇంటింటికి ఇంటర్నెట్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు గ్రామస్తులు మంత్రి శ్రీధర్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. మీ సేవ ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను సిద్ధం చేయడంతోపాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కేలను ఏర్పాటు చేయనుందని ఎలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో వచ్చే అనుభవనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్ట్ ద్వారా మొదటిసంవత్సరం 30వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్ బ్రాండ్ కనెక్షన్ అందిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ కింద అడవీ శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీరబుచ్చయ్య, జడి ప సిఈఓ నరేందర్, మంథని ఆర్డీఓ సురేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, నాయకులు తూటి రఫీ, వేల్పూరి సంపత్ రావు, చెలుకల జితేందర్, శశిభూషణ్ కాచే, అజీం ఖాన్ తదితరులున్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట

- కార్యకర్త కుటుంబానికి బీమా చెక్

ముత్తారం, ప్రభాతవార్త.



కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తల అజయ్ రోడ్డు ప్రమాదంలో మరణించగా, బిఆర్ఎస్ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కింద 2లక్షల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అజయ్ కుటుంబానికి బీమా చెక్‌ను అందజేశారు. ముందుగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నూనె కుమార్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన తాటిపల్లి

ప్రభాత వార్త ఎలిగేడు:



23 సంవత్సరాల నుండి ఎలిగేడు మండల ప్రజలు ఎదురు చూసి ఇక రాదు అని నిర్ణయించుకున్న సమయంలో పెద్దపల్లిఎమ్మెల్యేగా గెలిచిన చింతకుంట విజయ రమణారావు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అన్నారు గత పాలకులకు ఎన్ని విజ్ఞప్తులు ఇచ్చిన పట్టించుకోలేదు విజ్ఞన్న చొరవ తీసుకొని పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేపిచ్చినందుకు ఆదివారం శివ పెల్లి లోని ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించాడు ఈయన వెంట శ్రీధర్ లు ఉన్నారు

## రాష్ట్ర కమిటీ లో భూపాలపల్లికి చెందిన ఇద్దరికి ప్రాధాన్యత

భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త

తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ లో భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికీ ప్రాతినిధ్యం కల్పించారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికీ ప్రాతినిధ్యం కల్పించారు . తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబా షేక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అజారుద్దీన్ ను ఎన్నుకున్నారు.

## జేఎన్టీయూలో ప్రశాంతంగా ముగిసిన డిపార్ట్‌మెంటల్ పరీక్ష

రామగిరి ప్రభాతవార్త :



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన డిపార్ట్మెంటల్ పరీక్ష మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాం తంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్షలో 140 మందికి 39 మంది గైర్హాజరు కాగా 101 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 140 మందికి 112 మంది హాజరు కాగా 28 గైర్హాజరైనారన్నా రు. డిపార్ట్మెంటల్ పరీక్ష సందర్భంగా రామగిరి ఎంపీడీవో ఆధ్వర్యంలో పన్నూరు గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్ చేశారు. రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## పర్వతాల మల్లికార్జున స్వామి సేవలో శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని ఆదివారం శ్రీ పర్వతాల మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవంలో ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారి పల్లకి సేవతో పాటు శోభయాత్రలో శ్రీనుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మంథని నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం మల్లికార్జున స్వామి ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని శ్రీనుబాబుకు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనుబాబు వెంట మండల కాంగ్రెస్ అద్యక్షుడు వైనాల రాజు, జిల్లా గ్రందాలయం చైర్మన్ అన్నయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో తల నీలాలకు బహిరంగ వేలం

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోనె అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పుట్టు వెంట్రుకలు ప్రోగు చేసుకొను హక్కు తేదీ 112025 నుండి 31122025 వరకు ప్రోగు చేసుకునే హక్కు కొరకు 10 డిసెంబర్ 2024 న ధరవత్తు సొమ్ము 80 వేల రూపాయలు చెల్లించి ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంలో పాల్గొనాలని ఇతర సమాచారం కొరకు ఆలయ కార్యాలయంలో సంప్రదించగలరని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు.

# అల్ఫోర్స్‌లో ముగిసిన శతచండీ మహాయాగం





**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** అమ్మవారిని పూజించడం పూర్వజన్మ సుకృతమని, అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి అన్ని రకాలుగా శుభఫలాలు సిద్ధిస్తాయని, అష్టైశ్వర్యాలు పొందుతారని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు విశ్వయోగి, విశ్వం మహారాజ్ అన్నారు... అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి ఆదివారం కొత్తపల్లి లోని ఇ టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నటువంటి చండీయాగం సమప్త మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసి భక్తుల ఉద్దేశించి వారు మాట్లాడారు. భక్తులకు అన్ని రకాలుగా వరాలు ఇచ్చేటటువంటి తల్లి చండీమాత అని అన్నారు.సమాజంలో శాంతియుత వాతావరణం కల్పించేది చండీమాత అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ భక్తపార్వస్యాన్ని పెంపొందించుకోవాలని సామరస్యాన్ని పాటిస్తూ ప్రేమ ఆప్యాయతను పెంపొందించుకొని అమ్మవారిని కొలవాలని వారు ఉపదేశించారు. నేటి సమాజంలో సమయ భావం వలన చాలామంది ఆధ్యాత్మిక చింతనను కోల్పోతున్నారని ఇది చాలా విచారకరమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించుకొని వారి జీవితంలో అపూర్వఘట్టాలను పయనించాలంటే అమ్మవారిని కొలవాల్సిందేనని వారు ఘంటాపదంగా చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యావేత్త నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. విద్యారంగంలో రాణిస్తున్నటువంటి వారికి ఆ చండీమాత యొక్క కృపా కటాక్షములు వారికి, వారి పరివారానికి , వారి సంస్థల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ఎల్లప్పుడు కూడా అధికంగా సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రమన్నారు. ఆధ్యాత్మిక చింతన పెంపొందించినటువంటి ఒక దిక్సూచి అని వారు కొనియాడారు. ఇటువంటి కేంద్రంలో చాలా వైభవోపేతంగా మూడు రోజులుగా రుత్వికుల వేద గోశ మధ్య కార్యక్రమాన్ని సాంప్రదాయంగా ఆచారాన్ని పాటిస్తూ నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరు కూడా చండీమాతను ఆరాధించడం ఒక గొప్ప సాంప్రదాయంగా మలచుకొని అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా అతిథులకు మహోన్నతంగా సన్మానం నిర్వహించి వారి ఆశీర్వచనాలు విచ్చేసిన వారందరికీ అందజేశారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎన్నికలకు భారీగా నామినేషన్లు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** ఈనెల 11వ తేదీన జరగనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నికల్లో వివిధ పదవులకు పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున 99 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో నామినేషన్లు స్వీకరించారు. అధ్యక్ష స్థానానికి ఏడుగురు, కార్యదర్శి స్థానానికి ఏడుగురు, 3 ఉపాధ్యక్ష స్థానాలకు 17 మంది, సహాయ కార్యదర్శి 3 స్థానాలకు 18 మంది, కోశాధికారి స్థానానికి ఐదుగురు అభ్యర్థులు, జిల్లా కార్యవర్గ సభ్యులు 16 స్థానాలకు 45 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఆదివారం నామినేషన్లు స్వీకరించమని తెలిపారు. 9వ తేదీన ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించామని తెలిపారు. ఈ ఎన్నికలు 11వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఫంక్షన్ హాల్ ఎల్ఎండి కాలనీలో పోలింగ్ జరగనున్నదని తెలిపారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు ,జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ నగునూరి శేఖర్ నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ఎన్నికలకు సహాయ అధికారులుగా ఎలగందుల రవీందర్, దూలూరి జగన్మోహన్ వ్యవహరించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి రూ.360.02 కోట్లు

## ఏడాది పాలనపై ప్రగతి నివేదిక విడుదల చేసిన ఎమ్మెల్యే



**మానకొండూర్ ప్రభాతవార్త:** మానకొండూర్ మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వివిధ శాఖల ద్వారా 360 కోట్ల 2 లక్షల 80వేల రూపాయల నిధులను మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రగతి నివేదికను ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. ఎల్ఓసీల కింద రూ. 3.06 కోట్లుఎల్.ఓ.సీల కింద మానకొండూర్ మండలానికి రూ.63 లక్షలు, తిమ్మాపూర్ మండలానికి 34 లక్షల 65 వేలు, శంకరపట్నం మండలానికి 69 లక్షల 10వేలు, గన్నేరువరం మండలానికి 9 లక్షల 50వేలు, బెజ్జంకి మండలానికి 43 వేలు, ఇల్లంతకుంట మండలానికి 69లక్షల 28వేల రూపాయలు, ఇతర మండలాల చెందిన వారికి 17లక్షల 50వేల రూపాయలు వెరసి 3కోట్ల 6 లక్షల 5వేల రూపాయల నిధులు మంజూరు కాగా, లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశామని ఎమ్మెల్యే వివరించారు.సీఎంఆర్ఎఫ్ కింద రూ.7.30 కోట్లుముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మానకొండూర్ మండలానికి 1,60,85,500 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 1,34,85, 500, శంకరపట్నం మండలానికి 1,01,80, 000, గన్నేరువరం మండలానికి 46,14,500, బెజ్జంకి మండలానికి 46,14,500, ఇల్లంత కుంట మండలానికి 1,20,54,000, ఇతర మండలాల వారికి 1,20,54,000 వెరసి మొత్తం నియోజకవర్గానికి 7కోట్ల 30 లక్షల 88వేల రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ కింద రూ. 5.37 కోట్లుకళ్యాణలక్ష్మీషాదీ ముబారక్ కింద మానకొండూర్ మండలానికి 1,71,19, 836 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 1,14,13,224, శంకరపట్నం మండలానికి 74,08,854 గన్నేరువరం మండ లానికి 83,09,628, బెజ్జంకి మండలానికి 50,05, 800, ఇల్లంతకుంట మండలానికి 45,05,220 రూపాయలు మొత్తం నియోజక వర్గానికి 5కోట్ల 37 లక్షల 62వేల 292 రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. ఇతర నిధుల నుంచి రూ. 123.11 కోట్లు ఇతర నిధుల నుంచి మానకొండూర్ మండలానికి 13,03,90,000 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 7,61,50,000, శంకరపట్నం మండలానికి 5,92,50,000 గన్నేరువరం మండలానికి 81,29,70,000,బెజ్జంకి మండలానికి 7,51,75,000 ఇల్లంతకుంట మండలానికి 7,72,25,000 రూపాయలు వెరసి మొత్తం నియోజకవర్గానికి 123 కోట్ల 11 లక్షల 60వేల రూపాయలు మంజూరయ్యాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కు రూ.220 కోట్లు తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కోసం 220 కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అంతేకాకుండా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించి 81 కాంపోనెంట్స్ కు 79,26,000 రూపాయలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కింద 58 పాఠశాలలకు 37,40,028 రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.

# కరీంనగర్ వార్త

## సైకిల్ ర్యాలీ విజయవంతం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**



సికింద్రాబాద్ ఆర్మీ నేతృత్వంలో పాల్ మెంట్ రైడింగ్ క్లబ్ వారు బంగ్లాదేశ్ విముక్తి కోసం చేసిన ఇండో పాక్ యుద్ధానికి సంబంధించిన విజయ్ దివాస్, పర్యావరణ పరిరక్షణ అనబడే థీమ్‌తో సికింద్రాబాద్ నుంచి కరీంనగర్ వరకు 150 కిలోమీటర్ల సైకిల్ యాత్ర ఆదివారం నిర్వహించారు. అందులో 25 మంది పాల్గొన్నారు. కరీంనగర్ రన్నర్స్ సైక్లింగ్ అసోసియేషన్ టీం సభ్యులు స్వాగతం పలికారు. 9 వ బెటాలియన్ ఎ న్ సి సి కల్నల్ డేనియల్ గారి ఆధ్వర్యంలో ఎన్ సి సి కాడేట్స్ కూడా స్వాగతం పలికారు. సికింద్రాబాద్ నుంచి స్థానిక ఐ వి హై పాఠశాల వద్ద ఎండ్ పాయింట్ నిర్వహించడం జరిగింది. అక్కడ వారికి ఎండ్ పాయింట్‌లో సాదరంగా ఆహ్వానించి, ఘన సన్మానం చేసి అతిథి మర్యాదలు చేశారు. ఈ ర్యాలీకి సహకరించిన కల్నల్ డేనియల్, కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, మహేష్‌లను మేజర్ జనరల్ పటేల్ జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి బటాలియన్ సిబ్బంది, ఎన్‌సిసి కెడెట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**చొప్పదండి, ప్రభాతవార్త:**



ఈనెల 11వ తేదీ నుండి పంజాబ్ రాష్ట్రం లోని లూధియాన లో ఈనెల 11న నిర్వహించేజాతీయస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ అండర్ 17 విభాగంలోతెలంగాణ రాష్ట్ర జట్టు కు హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల విద్యార్థి ఏ. అరవింద్ పదవ తరగతి ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. నవంబర్ 23న వరంగల్ లో నిర్వహించినరాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొనే అరవింద్ , ఇతనికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు అరవింద్ కు ఆర్థిక సాయం అందించిన పాఠశాల ఉపాధ్యాయులు యు. జలపతి, పి పుష్పలత, టి శ్రీవిద్య భూపాలపట్నం లను ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఈ విద్యార్థిని అభినందించారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



**గంగాధర, ప్రభాతవార్త:** మండల కేంద్రం లోని మధురనగర్‌లో అధిపెల్లి పృథ్వి (కన్నె స్వామి) స్రవంతి గృహం నందు శాస్త్రా భజన మండలి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప మహాపడి పూజను శ్రీ అయ్యప్ప గురు స్వామి జీ కే శ్రీనివాస్ రావు సిరిమల్లె ప్రసాద్ గురు స్వామి నిర్వహణలో అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమ న్ని అరటి మండపలతో అలంకరించి స్వామి వారికీ రకరకాల పండ్లతో మరియు సుగంధ ద్రవ్యలతో పంచామృతాలతో అభిషేకం పాడునేట్టబడికీ శాస్రో పెతంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో కన్నెస్వామి సన్నిధానం స్వాములు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఒక్క ఫ్రీ బస్సు తప్ప మిగతా 5 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్ని నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని, ప్రజా అనుకూల నిర్ణయాలను స్వాగతిస్తామని అదే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటాలు ఉధృతంగా కొనసాగిస్తామని అన్నారు. రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, మహిళా వ్యతిరేక బిజెపి ప్రభుత్వానికి ప్రజలు



తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్, నాయకులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో రైలు రాకపోకలకు అంతరాయం

**- సాంకేతిక లోపంతో గంటల పాటు నిలిచిన వాహనాలు**

**- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

కమలాపూర్, ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వేస్టేషన్ వద్ద రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సమస్య కారణంగా పలు రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. సిగ్నలింగ్ వ్యవస్థ లోపంతో రైళ్లు పట్టాలపై నిలిచిపోయాయి. రైల్వే సిబ్బంది ఈ వ్యవస్థను సరిచేసే పనిలో ఉన్నారు. అయితే ఈ ప్రక్రియ అనుకున్నదాని కంటే ఎక్కువ సమయం పడుతోంది. హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపై రైల్వే గేటు వద్ద వాహనాలు నిలిచిపోవడంతో రోడ్డు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైలు రాకపోకలకు అంతరాయం కలగడంతో గేటు మూసి ఉండడంతో గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి. గత ఐదేళ్లుగా ఉప్పల్ వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉండడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వంతెనను పూర్తి చేయాలని అధికారులను కోరారు. రైల్వే అధికారుల నుండి సమాచారం, కమ్యూనికేషన్ లేకపోవడంపై చాలా మంది నిరాశను వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు



అసౌకర్యానికి చింతిస్తూ, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ప్రయాణికులకు హామీ ఇచ్చారు. తరచూ రైలు రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా రమేష్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన చర్లపల్లి రమేష్ ను తెలంగాణ గౌడ సంఘం వీనవంక మండల నూతన అధ్యక్షునిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్ళపెల్లి రమేష్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల అధ్యక్షుడు రమేష్ ఆదివారం తెలిపారు. నా నియామకానికి కృషి చేసిన కులస్తులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాలువ పునరుద్ధరణలో రైతులకు అండగా వొడితల ప్రణవ్

కమలాపూర్, ప్రభాత వార్త:

ఎస్ఆర్ఎస్పి కెనాల్ చింతగట్టు క్యాంపు నుండి శ్రీరాములపల్లి వరకు ఎస్సా రెస్పీ కాలువ దెబ్బతినడంతో పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ముందుకు వచ్చారు. ప్రణవ్ నేతృత్వంలో నాయకులు రూ. 20,000 కాల్వ మరమ్మత్తుల కోసం రైతులకు సహాయం అందజేశారు. నగదు మొత్తాన్ని రైతులకు ఆదివారం అందించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతులకు ప్రణవ్ అండగా ఉంటున్నారని వారికి రుణపడి ఉంటామని అంబాల, శ్రీరాములపల్లి, రైతులు పేర్కొన్నారు. మరమ్మతులు సహాయంతో నీరు సమృద్ధిగా చేరి తమ పంటలు పండుతాయని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాను కట్టుబడి ఉన్నానని ప్రణవ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. సకాలంలో సహాయం అందించిన ప్రణవ్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, డాక్టర్ మోటం కుమారస్వామి, మాజీ సర్పంచ్ కెత్తె రవి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేత్తె విజేందర్, తాటిపాముల రాములు, రమణారెడ్డి, బోయిని విజయ్, మామిడాల సమ్మయ్య, బోయిని శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శనిగరపు జనార్దన్, ప్రధాన కార్యదర్శి మోటం రంజీత్, ఉపాధ్యక్షులు మోటం వీరన్న, కాల్వ కుమార్, కొయ్యడ సునీల్, కోశాధికారి మంద చరణ్, జాయింట్ సెక్రటరీలు మోటం తిరుపతి, చిలుక రాజేందర్, గొట్టె మహేందర్, ప్రదాన కార్యదర్శులు కొలుగూరి కిషోర్, జన్ను వెంకటేష్, కాల్వ రాహుల్, జక్కు బిక్కపతి, గౌరవ అధ్యక్షులు చల్లూరి రమేష్, సలహాదారులు మోటం రమేష్, (మాజీ ఉప సర్పంచ్), మంద అశోక్, కార్యవర్గ సభ్యులు కుక్కల శీను, కోడారి అరుణ్, చిట్టోజు పవన్, మొగిలిచెర్ల అఖిలేష్, కొండ కిట్టు, వెంగళ సహదేవ్, కిన్నెర రవీందర్, గొట్టె శ్రీను, శనిగరపు రమేష్, శనిగరపు రాజశేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శనిగరపు జనార్దన్ తనను ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి, అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు మెరుగైన అనుభూతిని అందించేలా ఆలయ సౌకర్యాలు, సేవలను మెరుగుపరచడానికి కమిటి కృషి చేస్తుందని జనార్ధన్ హామీ ఇచ్చారు.

## మోప దుగ్గొండి మండల కమిటీ ఎన్నిక

దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

దుగ్గొండి మండల మోప అధ్యక్షుడిగా ఒరుగంటి తిరుపతి ముదిరాజ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆది వారం మోప పిజి ముదిరాజ్ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజేందర్, ఉపాధ్యక్షులు గంగబోయిన నీరంజన్, ఒరుగంటి అశోక్, సంయుక్త కార్యదర్శులుగా మేక నవీన్, పొన్నం రాజు, కోశాధికారి దండు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు మేదరి నవీన్, దండు అఖిల్, బొల్ల రమేష్, కొమురయ్య, బోనగిరి రాజు, కుమార్ ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు.

# హుజూరాబాద్ వార్త



## రెండో రోజు ఖోఖో క్రీడలు ప్రారంభం

హుజురాబాద్,ప్రభాతవార్త:



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం సిఎం కప్ క్రీడల్లో భాగంగా రెండో రోజు ఖోఖో క్రీడలు ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ అర్బన్ క్రీడల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎస్జిఎఫ్ కన్వీనర్ సొల్లు సారయ్య తెలిపారు. కాగా ఆదివారం బాలబాలికలకు ఖోఖో అంశంలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక, భాగ్య లక్ష్మి, సొల్లు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రమేష్ యాదవ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన చెన్నవేన రమేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో హుజురాబాద్ నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నా ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## రచయిత పున్నం చందర్ త్రిపద చూర్ణం పుస్తకం ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జంతు శాస్త్రము అధ్యాపకులు పున్నం చందర్ నాగమల్ల రచించిన త్రిపద చూర్ణం పుస్తకం ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన భవాని సాహిత్య వేదిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి వైరాగ్యం ప్రభాకర్, కవి, రచయిత మల్లిక్, హాస్య బ్రహ్మ శంకర్ నారాయణలు పాల్గొని పున్నం చందర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కవి పున్నన్న చందర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు భాషాభిమానులు ఆయన అభినందించారు.

# గత 25 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి 6 నెలల్లో చేసి చూపాం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**
**- ప్రధాన నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండంలో గత 25 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కేవలం 6 నెలల్లో చేసి చూపామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ ఇందిరా నగర్‌లో జరుగుతున్న ప్రధాన నాలా పనులను ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా నగర్‌లో టియుఎఫ్ఐడిసి నుంచి 3 కోట్ల 76లక్షల రూపాయలతో పైలట్ ప్రాజెక్ట్‌గా 900 మీటర్ల మేజర్ నాలా పనులు చేపడుతున్నామని తెలిపారు. రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు జీర్ణించుకోలేక ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో గత ప్రభుత్వాల హాయంలో అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రజా పాలనలో రామగుండంలో మార్పు మొదలైందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు 500 కోట్ల రూపాయలు మంజూరు కాగా 2వందల 80 కోట్ల వ్యయంతో టెండర్లు పూర్తయ్యాయని, పనులు ప్రారంభించామని, మొదటి సంవత్సరం కాలంలో నిధులు సమకూర్చి టెండర్లు పూర్తి చేశామని, రెండవ సంవత్సరంలో అభివృద్ధి పనులు జరుగు తున్నాయని అన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎన్టీపీసీ విద్యార్థినులు ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎన్టీపీసీ ఏరియాలోని కేంద్రీయ విద్యాలయం ఇంటర్ విద్యార్థిని తగరపు శ్రీహిత రాజ్, సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక సలెన్స్ విద్యార్థిని ఎం.ముక్తిశ్రీ జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరిద్దరూ బంగారు పతకాలు సాధించి సత్తా చాటారు. కాగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 14 విభాగంలో పంబాజ్‌లోని లుథియానాలో జరుగ నున్న జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎం.ముక్తిశ్రీ, న్యూఢిల్లీలో జరుగనున్న అండర్ 17 విభాగం పోటీలకు తగరపు శ్రీహిత రాజ్ పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో బంగారు పతకాలు సాధించి, జాతీయ స్థాయికి ఎంపికైన వీరిని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కె.శ్రీనివాస్, జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వడ్డెపల్లి సురేష్, కరాటే శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

## 32వ సారి రక్తం, 3సార్లు రక్త కణాలు దానం చేసిన వైకే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్

**- రక్తదానంతో ప్రాణ దాతలవ్వండి**
**- వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

వైకే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ 32వ సారి రక్తం, 3సార్లు రక్తకణాలు దానం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చల్మెడ ఆనంద రావు ఆసుపత్రిలో ఉన్న సారయ్య అనే పేషంట్‌కు రక్తకణాలు తక్కువ కావడంతో అత్యవసరంగా బి పాజిటివ్ రక్తకణాలు అవసరం ఉండగా, వైకే ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. స్పందించిన వైకే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ గోదావరిఖని నుంచి కరీంనగర్‌కు వచ్చి చల్మెడ ఆనంద రావు ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసి సారయ్యకు అండగా నిలిచాడు. 32వ సారి రక్తం, 3సార్లు రక్తకణాలు దానం చేసిన వైకే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్ అభినందిస్తూ రక్తదానంతో ప్రాణ దాతలవ్వాలని



పిలుపు నిచ్చారు. ఆపదలో రక్తదానం చేసిన అనిల్‌కు సారయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డిస్పెన్సరీని సందర్శించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సెక్టార్ 3 డిస్పెన్సరీని జిఎం బి.వెంకటయ్య సందర్శించారు. రోజూ వారి రోగుల వివరాలు, మందులు, సదుపాయాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. జిఎంగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారిగా డిస్పెన్సరీకి వచ్చిన బి.వెంకటయ్యను వైద్య సిబ్బంది శాలువాతో సన్మానించి, పూలమొక్కను అందజేశారు. జిఎం వెంట ఎస్ఓటూజిఎం రాముడు, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం సివిల్ ధనుంజయ, డాక్టర్ చంద్రశేఖర్, మెడికల్ సిబ్బంది తదితరులున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలం పొత్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు లయన్.పూదరి దత్తాగౌడ్,ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది.సుమారు 262 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 57 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్ధారించి వారికి చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో వారం రోజుల్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆళ్ళ సుమన్ రెడ్డి తెలిపారు.వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తామని ఇంకా ఎవరైనా కంటి లో పొరలు ఉంటే నేరుగా సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,లగిశెట్టి వంశీ,ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్,గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ పల్కపాటి రాజేష్ కుమార్,రెడ్డి రజినీకాంత్, అంబాల కొమురయ్య, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్,ఆళ్ళ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌కు ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత ఐదు నెలల నుంచి పక్షవాతంతో బాధ పడుతున్న గోదావరిఖని బస్టాండ్ కాలనీలో నివాసముండే రాజనర్సుకు ఆన్‌పాసివ్ సభ్యులు 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల మహేందర్, రాదండి బాలయ్య, కాసెట్టి ప్రభాకర్, శ్రవణ్ కుమార్, గంటి శంకరయ్య, విగ్నేష్, ప్రశాంత్, రాజు, గౌతం చంద్రమౌళి, ప్రభుదాస్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## సీఎంను కలిసిన కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు

పెద్దపల్లి ప్రభాతవార్త:



ఇటీవల పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆన్లైన్ ఎన్నికలలో గెలిచిన బొంకూరి అవినాష్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినాష్ ను ప్రత్యేకంగా అభినందించి వెన్ను తట్టారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవినాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరుకల సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :




పెద్దపల్లి జిల్లా ఎరుకల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మానుపాటి రవి అన్నారు. జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుక చేసినట్లు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెంసారపు తిరుపతి తెలిపారు. ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నిక చేశారు. జిల్లా అధ్యక్షునిగా మానుపాటి రవి, ప్రధాన కార్యదర్శి అల్లెపు సదన్న, ఉపాధ్యక్షులుగా లోకిని రాజయ్య, మానుపాటి ఆంజనేయులు, రెవెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా మానుపాటి అనిల్, లోకినీ సది, కోశాధికారి అల్లెపు లక్ష్మీ కాంతారావు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గజభీమ్ కార్ జగన్ తనయుడు అనిల్ శ్రీహిత సూపర్ మార్కెట్ ను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావ్ ప్రారంభించారు. అనంతరం యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ మార్కెట్ యాజ మాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుల్తా నాబాద్ మార్కెట్ చైర్మన్ మీను పాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్ , బిరుదు కృష్ణ, అబ్బయ్య , సతీష్ , రవిందర్, గజభీమ్ కార్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, మహిళలు , యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు..

## సూత్రాల లక్ష్మికి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ జిల్లా కార్యదర్శి

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ సూత్రాల స్వామి తల్లి సూత్రాల లక్ష్మీ ఇటీవల మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి మండల సహాయ కార్యదర్శి ఆల్ల శ్రీనివాస రెడ్డి పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య ఓదెల మండల మాజీ మండల కార్యదర్శి కామ్రేడ్ రంగు శంకర్ పొత్కపల్లి శాఖ కార్యదర్శి సమ్మెట నాగేందర్ హరిపురం శాఖ కార్యదర్శి తుమ్మల సదయ్య తదితరులు పాల్గొన్నారు

# హిందువులపై దాడికి నిరసన ర్యాలీ

**భీమదేవరపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో హిందువుల పై దాడికి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రోజున హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న అత్యాచారులకు నిరసనగా మతోన్మాదుల చేతిలో మృతి చెందిన హిందు బంధువులకు సంఘీభావంగా నిరసన ర్యాలీముల్కనూర్ హై స్కూల్ దగ్గర ప్రారంభించి బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమన్వయ కార్యకర్తలు అయినా ముల్కనూర్ గ్రామానికి చెందిన దొంగల కొమురయ్య బత్తిని రాంబాబు గుండేటి శ్రీధర్ కర్ణ కంటి రమణ కంకల సదానందం బిందు శ్రీనివాస్ మాడుగుల అజిత్ శ్రీ జ్ఞానేష్ ధర్మన్న గుడి కందుల అక్షయ్ అయితే సాయి దొంగల రణధీర్ బాలాజీ రాహుల్ పలువురు పాల్గొన్నారు



# త్రిపద చూర్ణ పుస్తకం ఆవిష్కరణ

**భీమదేవరపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చెందిన కవి రచయిత పున్నం చందర్ రచించిన త్రిపద చూర్ణ పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఆదివారం రోజున కరీంనగర్ లోని శ్రీ భవాని సాహిత కళావేదిక ఆధ్వర్యంలో డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ సినీగే రచయిత మోనశ్రీ మల్లిక్ హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ అతిధులుగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవి రచయిత పున్నం చందర్ మాట్లాడుతూ కరోనాకాలంలో శతకం 108 పద్యాలతో పుస్తకం విడుదల చేయడం జరిగిందని తెలుగు



సాహిత్యం పట్ల ఇప్పటివరకు 150 వచన కవితలు వివిధ అంశాల గురించి రచనలు రాయడం జరిగిందని రాష్ట్రీయ జాతీయస్థాయిలో పురస్కారాలు అవార్డులు అందుకున్నానని తెలుగు సాహిత్యం కాపాడాలని అన్నారు. చిన్ననాటి స్నేహితులు బంధువులు గ్రామ ప్రజలు కవి పున్నం చందర్ ను అభినందించారు

# మీ సేవల ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

## జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా





అర్హులకు చేరువయ్యేలా ఈ ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం వరంగల్ మీ సేవల వారి ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుండి ఎంజిఎం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, మీ సేవల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధామెరలో దుమ్ము లెపిన డప్పు కళాకారుల దరువు

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**

మండలములోని ధామేర గ్రామములో ఆదివారం రోజున డప్పు కళాకారుల ప్రదర్శన చేస్తూ ఆట పాటలతో చూపరులను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు దాధాపు 20మంది టిమ్ తో గొర్రె మైసైయ్య 80 దాన కార్యక్రమానికి హాజరై వినూత్న రీతిలో కనువిను ఎరుగని రీతిలో డప్పు కళాకారులు ప్రదర్శించడం కళ రుపంగానే మిగిలింది డప్పు కళాకారులు మీడియా తో మాట్లాడుతూ కళ అనేది అందరికీ సాధ్యం కాదని కష్టపడితే సాధించవచ్చని అన్నారు. ఈ సంధర్బంగా అన్నారు....



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మండలంలోని లైన్‌తండాలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో సందర్శించి అక్కడి సమస్యలపై మాట్లాడారు. అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నందున ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలన్నారు. కాంటా జరిగి ధాన్యం మిల్లులకు తరలించిన వారం రోజుల్లోగా రైతులకు బోనస్‌తో సహా పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడను ఏర్పాటు చేసి మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించాలన్నారు. ఎజెన్సీలో పట్టేదార్ పాసుపుస్తకాలు లేని రైతుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి వారికి కూడా బోనస్ చెల్లించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కమిటీ సభ్యుడు ఈరెల్లి మల్లేష్, లింగాల రాజు, ఎల్లగౌడ్, సురేష్, చంద్రు, వెంకన్న, శ్రీను, రవి, ఈరన్న పాల్గొన్నారు.



# కరాటే ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించిన.ఎదురుగట్ల సహస్ర.

**.ప్రభాత వార్త ఎల్కతుర్తి**



మండలములోని కోతుల నడుమ గ్రామానికి చెంది న ఎదురుగట్ల సహస్ర ఆదివారం రోజున కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్షిప్ 2024 2025 పోటీలు జరుగగా సీనియర్ కరాటే మాస్టర్ భూసారపు బాబురావు ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ శాంతినగర్ నుండి పలువురు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగిందనీ ఈ విభాగంలో ఫైనల్ రౌండ్ లో ఎదురుగట్ల సహస్ర బంగారు పతకం సాధించడం హర్షణీయమని మాస్టర్ బాబురావు అన్నారు ఈ బంగారు పతకం సాధించినందుకు కరటే మాస్టర్,పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులు సహస్ర ను కొనియాడారు.

# కబ్జాకు పాల్పడ్డారని ముగ్గురిపై కేసులు నమోదు

## ఇంతే జార్గంజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎండి సుకూర్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

వరంగల్ నగరం లోని దేశాయి పేట్ ప్రాంతానికి చెందిన జన్ను జయరావు తండ్రి పేరు రాజుకట్టయ్య కు దేశాయి పేట్ లో గల సర్వే నెంబర్ 306, 307 లలో 368 గజాల స్థలం ఉండగా అట్టి స్థలాన్ని సిలువేరు మోహన్ బాబు, తండ్రి పేరు: కనకయ్య, సిలువేరు గిరిబాబు తోపాటు సిలివేరు వినయ్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా చొరబడి స్థలంలో హద్దులుగా ఉన్నటువంటి ఖనీలను తొలగించారని సదరు బాధితుడు స్థానిక పరిధిలో ఉన్న ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు 447,427,506 (పాతవి) సెక్షన్లలో కేసులు నమోదు చేసి విచారణ చేపట్టామని స్టేషన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సుకూర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# పిడిఎస్ బియ్యం స్వాధీనం

**ఐనవోలు,ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ ఆదివారం తె లిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్ర కారం పంతిని గ్రామ చింతకుంట క్రా స్ వద్ద ఆటోలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో పా టు వెళ్లి ఆటోను పట్టుకున్నట్లు తె లిపారు.అట్టి ఆటోలో సుమారు రెం డు క్వింటాళ్ల 40 కిలోల బియ్యం ఉండగా స్వాదినపరుచుకున్నట్లు పేర్కొన్నారు.బియ్యం యొక్క వి లువ రూ 4,800 వరకు ఉంటుం దని చెప్పారు.ఆటో డ్రైవర్ గంధం సతీష్ ఉర్సు వరంగల్ సదర్ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

గూడూరులో శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానికుడు అక్కెనపల్లి రంజిత్ అయ్యప్ప దీక్షలో కొనసాగుతుండగా ఆయన నివాసగృహంలో అయ్యప్ప పడిపూజ వేడుక భక్తి ప్రపత్తుల మధ్య నిర్వహించారు. గురుస్వామి పానుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప పూజలు నిర్వహించి పదునెట్టాంబరి వెలిగించారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప శరణుగోష మారుమోగింది.

# మహిళా సాధికారికతకు పెద్ద పీట

**కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారికతకు పెద్ద పీట వేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. కేసముద్రం మండలంలో మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు జిరో వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అమీనాపురం గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ప్రారంభించారు.

## ఎన్నారై గృహప్రవేశ వేడుకల్లో ప్రభుత్వ విప్

చందుర్తి డిసెంబర్ 8 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే రాములు గృహప్రవేశ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎన్నారై మోతే రాములు ను ఎమ్మెల్యే అభినందించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్, లింగారెడ్డి నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, సంతపురి బాలు, దారం చంద్రం, లింగంపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయడమే లక్ష్యం

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:



ఆదివారం రుద్రంగి మండ లకేంద్రంలోని శుభం ఫంక్షణాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ గా బోజ్జ మల్లేశం, డైరెక్టర్లుగా అమరబం డసాయికుమార్, గుగులోత్ గజన్, ఎసారి శ్రీనివాస్, కారీం అబ్దుల్, బానాల లావణ్య, మర్రి కిషన్, అల్లూరి సంతోష్, ఇందూరి మధు, గోపిడి రవీంధర్, ఏనుగులు లచ్చిరెడ్డి, నాగురం శంకరయ్య, మాడిశెట్టి ప్రభాకర్ లతో ప్రమాణ స్వీకారం చేయగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ బహిరం గసభలో సీఎం రేవంత్ రెడ్డి కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని మాట ఇచ్చారన్నారు. 1000 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ ఒర్రెపై 62 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణం, అంబేద్కర్ చౌరస్థ నుండి హనుమాన్ ఆలయం మీదుగా ఇందిరాచౌక్ వరకు 1కోటి 50లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మండ లకేంద్రంలో 42 కోట్లతో ఏటీసీ సెంటర్ మంజూరు చేసుకోవడం జరిగిందని, దీని ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ వెళ్ళే యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా ట్రైనింగ్ ఇవ్వనుండటంతో వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ గా బోజ్జ మల్లేశం మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సేవచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ మార్కెట్ యార్డు పరిధిలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు గట్ల మీనయ్య, నాగం కుమార్, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, మాజీ ఎంపీటీసీలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 ః



మణుగూరు మండలంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మణుగూరు సీఐ ఎస్. సతీష్‌కుమార్ పోలీస్ సిబ్బం దితో కలిసి మండల కేంద్రం లోని ప్రధాన కూడళ్లలో వాహనతనిఖీలు నిర్వహిం చారు. అనంతరం వలస గొత్తికోయ గ్రామం విప్పలగుంపును సందర్శించారు. కొత్తవారు ఎవరైనావస్తే తమకు సమాచారం అందజేయాలని, వారి వివరాలు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండలాధ్యక్షునికి సన్మానం

చందుర్తి డిసెంబర్ 8 ప్రభాతవార్త:



చందుర్తి మండల మాల మహానాడు అధ్యక్షులు నీరటి శ్రీనివాస్ ను మూడపల్లి డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు, జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఏబిసిడి వర్గీకరణ కోసం గతనేల అక్టోబర్ 25న భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు 38రోజులు 35నియోజక వర్గాలమీదుగా 16జిల్లాలు కలుపుకొని వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేయగా ఇందులో నీరటి శ్రీనివాస్ పాల్గొనగా యూత్ క్లబ్ సభ్యులు సన్మానించారు, డీసెంబర్ 1 వ తేదీన హైదరాబాదులో జరిగిన మాలల సింహగర్జనకు అధిక సంఖ్యలో మాలాలను సభకు తరలించుటకు నీరటి శ్రీనివాస్ పూర్తిస్థాయిలో సహకరించడంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు , ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన వేములవాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్

చందుర్తి డిసెంబర్ 8 ప్రభాతవార్త:



ఇటీవల వెలువడిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా గెలుపొందిన న్యాత నవీన్ చొప్పదండి ఏ మ్మెల్యే మేడి పల్లి సత్యం ను మార్యాదపూర్వకం గా కలిసారు. ఈ సందర్భంగా ఏ మ్మెల్యే మేడిపల్లి సత్యం నవీన్ ను శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ యువ నాయకుడు నవీన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తనదైన ముద్ర వేసుకున్నాడని, వేములవాడ నియోజకవర్గ యువత కి అందుబాటులో ఉండి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు,ఈ, ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలగాని వెంకటేష్, యూత్ కాంగ్రెస్ బోయిన్పల్లి మండల అధ్యక్షులు అనిల్ యాదవ్ ,సోషల్ మీడియా వారియర్ ఎదురుగట్ల అజయ్, మల్లారం రాజేందర్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి

చందుర్తి డిసెంబర్ 8 ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం చందుర్తి సెస్ సేవా సదన్ కార్యాలయంలో విద్యుత్ ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి సెస్ ఏ ఈ మహేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, వినియోగదారుల ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించేందుకు సెస్ చందు ర్తి సెక్షన్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు "విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల పరిధిలోని అన్ని గ్రామాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో హార్వెస్టర్ దగ్ధం

### -రూపాయలు 10 లక్షలు ఆస్తి నష్టం

### -వరి కోత యంత్రం యజమానిని ఆదుకోవాలని

### -ప్రభుత్వాన్ని కోరుతున్న రైతులు

ములుగు డిసెంబర్ 8 ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని లింగాపూర్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్తో హార్వెస్టర్ దగ్ధమైంది. ఈ సంఘటనలో దగ్ధమైన హార్వెస్టర్ సుమారు 10లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు యజమాని పేర్కొన్నారు. బొమ్మల శ్రీనివాస్ కు చెందిన హార్వెస్టర్ ప్రమాదవశాత్తు ఇంజన్ నుండి మంటలు చెల్లరేగడంతో కాలిపోయింది జవహర్ నగర్ మోడల్ స్కూల్ వెనక వరి పంట కోస్తున్న క్రమంలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరం. నష్టపోయిన యజమానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వేములవాడ వార్త

## జిల్లా స్థాయి సైన్‌ఫేర్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

### -అధికారుల చేతుల మీదుగా

### ప్రశంస పత్రం అందుకున్న విద్యార్థులు


రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వేములవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ఫేర్లో ఉత్తమ ప్రతిభ కనభరచి జిల్లా కలెక్టర్ సందీపకుమార్ ఝా, జిల్లా విద్యాధికారి జగన్మోహన్ చేతుల మీదుగా శనివారం మెమోంటో, ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ జిల్లా స్థాయి సైన్స్ఫేర్లో దాదాపు 400లకు పైగా ప్రదర్శనలో రుద్రంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి హరిచరన్ ప్రదర్శన ఉత్తమ ప్రతిభ కనభరిచి జిల్లా అధికారుల చేతుల మీదుగా మెమోంటో, ప్రశంస పత్రం అందుకోవడం సంతోషకరమన్నారు. స్కూల్ విద్యార్థి హరిచరను కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్స య్యా, పడాల సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన కచ్చకాయల ఎల్లయ్యను కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని ఆయన నివాసంలో మండల శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కచ్చకాయల ఎల్లయ్యను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షుడు వంగపల్లి పరుశరాములు, మాజీ ఉప సర్పంచ్ వంగపల్లి దేవరాజు, బిక్కునూరి భూమలింగం, మొగిలిపాలెం మల్లేశం, వంగపెల్లి బాలయ్య, రామచంద్రం, రాము, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి

కొనరావుపేట, ప్రభాతవార్త.

సెస్ కొనరావుపేట సెక్షన్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కొనరావుపేట ఎఇ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు చేరవయ్యి వారి సమస్యలను తెలుకొని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# పుట్టగొడుగుల్లా ప్రసూతి దవాఖానాలు


తల్లిదండ్రులు కావాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిందే

యదేచ్చగా లింగనిర్దారణ పరీక్షలు

మహూర్తాలు చూస్తూ ఆపరేషన్లు

అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న గైనకాలజిస్టులు

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు




**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ప్రసూతి దవాఖానాలకు పెట్టింది పేరుగా మారింది. జిల్లాలో పుట్టగొడుగుల్లా ప్రసూతి దవఖానాలు ఏర్పడడమే కాకుండా ఆఫర్లు, ప్యాకేజీల పేరుతో అందినకాడికి దండు కుంటున్నారు. తల్లిదండ్రులు కావాలనేది కల అయితే ఆ అవకాశాన్ని గైనిక్ హాస్పిటల్స్ ఆసరా గా మలుచకుంటున్నాయి. పోటాపోటీగా ఐయూ ఐ, ఐవీఎఫ్ సేవలపై ఆఫర్లు, డిస్కౌంట్లు ఇస్తా మంటూ భారీగా ప్రకటనలు చేస్తూ ఆస్పత్రులకు వచ్చేవారి నుంచి సొమ్ము చేసుకుంటున్నాయి.

అవసరాన్ని అదునుగా మల్చుకోవడంలో కరీంనగర్‌లోని ప్రైవేట్ దవాఖానాల రూటే సప‘రేటు’..ఒకప్పుడు సాధారణ పద్దతిలో మహిళలు గర్బం దాల్చే దశ నుంచి నేడు ఐయూఐ, ఐవీఎఫ్ (కృత్రిమ గర్భధారణ)పై ఆధార పడే పరిస్థితికి వచ్చింది. దీన్ని ఆసరాగా మల్చుకున్న కొంత మంది డాక్టర్లు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. సహజంగా గర్భధారణ వచ్చే దశ నుంచి డాక్టర్ల వైద్యంపై ఆధారపడే పరిస్థితులకు గల కారణాలను విశ్లేషించి చెప్పాల్సిన గైనకాలజిస్టులే కృత్రిమ గర్బధారణ వైపు మొగ్గుచూపాలని సలహాలిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేసే విషయమే.. ఐయూఐ, ఐవీఎఫ్ పేరిట ప్యాకేజీలని చెబుతూ సామాన్య ప్రజలను ఆకర్షిస్తూ తీరా ట్రీట్‌మెంట్ సమయంలో ఇంజక్షన్‌లు, ఇతర వైద్యం పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తూ భారీగా దోపిడీకి పాల్పడుతున్నట్లు సమాచారం. జిల్లాలో 100 పైచిలుకు గైనకాలజిస్టులుండడం విశేషం. కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ బయట స్కానింగ్‌కు వెళ్లాలని చూపిస్తూ అందులో మేము సూచించిన స్కానింగ్ సెంటర్లకు వెళ్లాలని నిర్బంధంగా ఆదేశాలు జారీ చేస్తున్నారు. డాక్టర్లు సూచించిన స్కానింగ్ సెంటర్‌కు వెళితేనే అక్కడి నుంచి కూడా డాక్టర్లకు పర్సంటేజీల రూపంలో చేరుతోంది. గర్బం దాల్చిన నాటి నుంచి డెలివరీ వరకు భారీగా టెస్టులు, మందులు రాస్తూ సామాన్య ప్రజలు, పిల్లల కోసం ఆస్తులు, పుస్తెలు అమ్ముకునేలా వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. గర్బిణిలు ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళితే వారం నుంచి పది రోజుల పాటు బెడ్ చార్జీలు, ఇతర టెస్టులంటూ అందిన కాడికి దండుకుంటున్నారు. సాధారణ ప్రసవం చేసేందుకు వీలున్నప్పటికీ సిజేరియన్ చేయాలనే లక్ష్యంతో గైనకాలజిస్టులు పనిచేస్తున్నారు... లేకపోతే తల్లి బిడ్డలో ఎవరైనా ఒకరే బ్రతుకుతారు అనే భయానక వాతావరణం హాస్పిటల్స్‌లో కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతి 10 మందిలో 7గురికి సిజేరియన్లు చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయంపై కలెక్టర్, వైద్యాధికారులు, పురోహితులతో సమీక్షించి సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, ముహూర్తాలు చూసి ప్రసవాలు చేస్తే తల్లి బిడ్డలకు ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నిబంధనలు కొంత కాలం పాటించిన ప్రైవేట్ ప్రసూతి దవాఖానాలు తిరిగి యదేచ్ఛగా తమ వ్యాపార దృక్పదాన్ని కొనసాగిస్తున్నాయి.

### సర్కారు ప్రోత్సహిస్తున్నా.....

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లిబిడ్డల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. గర్బిణీ సమయం నుంచి ప్రసూతి వరకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఉచితంగా అందిస్తున్నారు. ఈ సంక్షేమం పేద ప్రజలకు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉన్నప్పటికీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు తగ్గడంలో పరోక్షంగా ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వాసుపత్రుల్లో నేడు వసతులు, సౌకర్యాలు మెరుగయ్యాయి. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం తో ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య రోజు రోజుకు తగ్గుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించే వైద్యులు సైతం బయట హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్లు నెలకొల్పడంతో అక్కడికి వెళ్లాలని పరోక్షంగా చెప్పకనే చెబుతున్నారు. ఆయా ప్రైవేట్ హాస్పిటల్స్ నుంచి ప్రభుత్వ వైద్యాధికారుల ఖాతాల్లోకి డబ్బులు వచ్చి చేరుతున్నట్లు సమాచారం. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, మాతాశిశుకేంద్రంలోనూ సిజేరియన్లను చేస్తుండడం కలవరానికి గురిచేస్తోంది.


### గుట్టుగా లింగనిర్ధారణ పరీక్షలు...

జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్లలో గుట్టు చప్పుడు కాకుండా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ అబార్షన్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. చట్టరీత్యా లింగనిర్ధారణ పరీక్షలు నేరమైనప్పటికీ ఇవేమీ ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వర్తించవు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గర్బం దాల్చిన తర్వాత గర్బిణికి, శిశువుకు ఏదైనా సమస్యలుండి పిండం పెరుగుదల లేకపోవడం, ఇతర సమస్యల కారణంగా గర్భాన్ని



తొలగించాల్సి వస్తే ఒక్కరు లేక ఇద్దరు గైనకాలజిస్టులు, ఫిజిషియన్ దృవీకరిస్తే మాత్రమే అబార్షన్ చేయాల్సి ఉంటుంది. కానీ ఇందుకు భిన్నంగా కొన్ని హాస్పిటల్స్ ఆడపిల్లలు పుట్టకుండా గర్బంలోనే చిదిమేస్తున్నారు. మగ పిల్లలతో అన్ని రంగాల్లో అమ్మాయిలు పోటీపడుతున్న ఈ రోజుల్లో కూడా వివక్ష చూపించడం అమానుషం.... ప్రకృతి వ్యతిరేకం అంటూ ప్రభుత్వ యంత్రాంగం లింగనిర్ధారణ పరీక్షలు చేయకూడదని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గర్బధారణ పూర్వ, గర్బస్థపిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేధ) చట్టం 1994, రూల్స్ 1996 ప్రకారం ఏ స్కానింగ్, హాస్పిటల్స్‌లో లింగనిర్ధారణ పరీక్షలు చేయడం నేరం. గర్బస్థ శిశువుగా ఉన్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆడ లేదా మగ తెలుసుకోవడానికి లింగనిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని , చేసిన వారికి 3 సంవత్సరాలు వరకు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా, ప్రోత్సహించిన, సహకరించిన వారికి చట్టప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 50 వేల జరిమాన విధిస్తుంది. ఈ నిబంధనలు అమలు చేయడంలో జిల్లా అధికారులు కాస్త

# కరీంనగర్‌లో భారీ వర్షం



**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ఆదివారం భారీ వర్షం కురిసింది..జిల్లాలోని 16 మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసినట్లుగా సమాచారం..కరీంనగర్ పట్టణంతో పాటు పలు గ్రామాల్లో భారీగా వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి..అకాల వర్షాలు ఒక్కసారిగా కురియడంతో, వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి.. మొన్నటి వరకు చలి తీవ్రతతొ జిల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఒక్కసారిగా వాతావరణంలో పెను మార్పులు వచ్చాయని,వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు... కొన్ని ప్రాంతాల్లో ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉండటంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అలవాల సంపత్‌ను న్యాయ వాది, బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శాలువాతో సన్మానం చేసి, మిఠాయిల పంపిణి చేశారు ఆదివారం రామక్రిష్ణకాలనీ లోని బీజేపీ మండల అధ్యక్షుని నివాసంలో నిర్వహించారు కార్యక్రమంలో నాయకులు అలవాల అనిల్, దావు అనిల్, రమేష్, శ్రీనివాస్,తడ్కపల్లి సాయి,వంశీ,అజయ్, సంపత్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముక్కెర సతీష్‌ను సన్మానించిన కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షురాలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షురాలు తూంకుంట అంక్షరెడ్డి ఘనంగా సన్మానం చేపట్టారు. కాంగ్రెస్ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన తూంకుంట అంక్ష రెడ్డి ని తన నివాసం గజ్వేల్‌లో ఆదివారం మానకొండూరు మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముక్కెర సతీష్ ను ఆంక్ష రెడ్డి సన్మానం చేపట్టి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు మారుపాక ప్రభాకర్, నూకల అభినయ్, కోరికంటి వినయ్ పాల్గొన్నారు.

## పుస్తెమట్టెలు అందజేత



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారుల సంస్థ చిగు రుమామిడి మండలం బొమ్మ నపల్లి గ్రామంలో ఆదివారం రోజున జరిగిన కానవేని వెంకన్న, పద్మ గార్ల కూతురు అంజలి వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వ ర్యంలో కళ్యాణమస్తు పథకం కింద పుస్తెమట్టెలు అందజేయడం జరిగిందని డెయిరీ చైర్మన్ కంది శంకరయ్య తెలిపారు. వీరు మాట్లాడుతూ డెయిరీ సంస్థ లో నిత్యం పాలు పోసే సభ్యుల కుటుంబాలకు నిబంధనల మేరకు సభ్యుడి కుమార్తె వివాహానికి మాత్రమే పుస్తే మట్టెలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ యెక్క కార్యక్రమంలో చైర్మన్ కంది శంకర య్యా, మిల్క్ చిల్లింగ్ సెంటర్ హుస్నాబాద్ మేనేజర్, చింతపూల నాగయ్య ,రూట్ సూపర్ వైజర్ సీత రవి, పాలకవర్గం సభ్యులు పోచయ్య, దరిపెల్లి శ్రీనివా స్,తోట శ్రీనివాస్, రమణయ్య, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మానకొండూర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా వరప్రసాద్



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షు డుగా బొమ్మెల వరప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో మాజీ అధ్యక్షులు బైరిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించారు. మానకొండూరు గ్రామ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు, మార్కొండ రమేష్ పటేల్, (ఆర్‌ఎంపి), ప్రధాన కార్యదర్శి గడ్డం రవీందర్, కోశాధికారి కొట్టె వేణు, గౌరవ అధ్యక్షులు బైరిశెట్టి వెంకటరమణ, సంయుక్త కార్యదర్శి కొడారి సత్యం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం కార్యవర్గ సభ్యులు పెంచాల లక్ష్మీనారాయణ, రోళ్ల చిన్న మల్లయ్య, దొగ్గలి శ్రీనివాస్, గడ్డం సంపత్, కొట్టె నరేష్, గోశెట్టి సత్యనారాయణ, కన్నెబత్తుల రఘు, ర్యాకం భాస్కర్, మామిడి రవీందర్, బండారు సంపత్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఈ ఎన్నికల సమావేశంలో ఇటీవల సంఘం సభ్యుడు జవ్వాజి రామకృష్ణ ఇటీవల మృతిచెందగా వారి మృతి పట్ల సంతాపం తెలిపారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

### - ఎమ్మెల్సీ అభ్యర్థి కరుణాకర్ రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

పట్టభద్రుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి వేముల కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రం నుండి గోపాల్రావుపేట వరకు బైక్ ర్యాలీ తీసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో స్వతంత్ర్య అభ్యర్థి గా బరిలో ఉంటున్న రైతు ఉద్యమ నాయకుడినని, ప్రస్తుతం రాష్ట్రం లో ఓవైపు నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్న తరుణంలో పట్టభద్రులకు ప్రభుత్వ రంగ వ్యవస్థల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంతో పాటు యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశల పై అవగాహన, ప్రయివేటు ఉద్యోగులకు ఆరోగ్య భీమా, వారికి వేతనాలపై ఒక స్పష్టమైన విధానం, ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డీఏ లు, పి ఆర్ సి లు, జీవో 317 ఇబ్బందులు, ఆర్టీసీ సంస్థలో కారుణ్య నియమాకాలు, పోలీసు బెటాలియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం వంటి వాటిపై ప్రభుత్వాలను నీలదీస్తూ, ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను నిలదీసే ఒక బలమైన నాయకత్వం అవసరమైన నేపథ్యంలో పండించే రైతుల తరుపున పోరాడుతున్న ఒక పట్టభద్రుడైన సామాన్య రైతుగా పట్టభద్రుల మద్దతుతో బరిలో



ఉంటున్నందున ప్రతి ఒక్కరి మద్దతుతో ముందుకు వెళ్తానని పేర్కొన్నరు. ఈ కార్యక్రమం లో పన్యాల మహేందర్, మానుపటి వెంకటేష్, గుర్రం జీవన్ రెడ్డి,నెత్తట్ల రాజేష్, జొన్నల కర్ణాకర్ రెడ్డి, వినయ్, పన్నాల కిరణ్ కుమార్ రెడ్డి,తాటిపాముల రాజు, మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ నుండి ట్రాఫిక్ పోలీస్ అసిస్టెంట్‌గా (వాలంటీర్)గా శ్రీ ప్రేమ ఎంపిక

ఎండపల్లి,ప్రభాతవార్త:

మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన జుంజుపల్లి సంజీవ్ అలియాస్ శ్రీ ప్రేమ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ పోలీస్ అసిస్టెం ట్లుగా(వాలంటీర్) లు గా 44 మందిని ని నియ మించిన విషయం విదితమే, అందులో 29 మంది ట్రాన్స్ జెండర్ మహిళలు 15 మంది లింగమార్పిడి పురుషులు ఉండగా అందులో మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన సంజీవ్ అలియాస్ శ్రీ ప్రేమ కు, ట్రాఫిక్ పోలీస్ అసిస్టెంట్ గా ఉద్యోగం లభించింది.వివరాల్లోకి వెళితే మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన, జుంజుపల్లి హనుమండ్లు, లింగమ్మకు ఐదు గురు సంతానం లో ముగ్గురు కూతుళ్లు ఇద్దరు కుమారులు కలిగి,తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు,, అందరిలో చిన్న కమా



రుడైన సంజీవ్,జన్మతః హార్మోన్స్ ప్రభావం వల్ల,అమ్మాయిల లక్షణాలు కొన్ని రావడం వల్ల సమాజంలో కానీ, కుటుంబంలో కానీ అవ హేళనలు, చేసేవారు,అయిన వాటిని అన్నింటినీ ఎదు ర్కొంటూ, ఎన్ని అవాంతరాలు ఎదురైనా తనకంటూ గుర్తిం పు తెచ్చు కోవాలని, తన విద్యాభ్యాసం 10 వ తరగతి, ఉన్నత పాఠశాల గుల్ల కోటలో, ఇంటర్ మిడియట్ గోదావరి ఖనిలో,డిగ్రీ ఎస్ కె ఎన్ ఆర్ కళాశాలో అంబెడ్కర్ ఓపెన్ డిగ్రీ పూర్తి చేసింది.ప్రస్తుతం వ్యవసాయం చేస్తూ,జీవనం కొన సాగిస్తున్నారు, ఎన్నో అవ హేళనలు మధ్య, సరిగ్గా 12 ఏళ్ల క్రితం ,లింగ మార్పిడి చేయించుకుని, అతడు నుండి అమెగా మారి తనకు నచ్చిన విధంగా జీవనం సాగించాలని తలంచింది,చివరికి ఇటీవల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ట్రాఫిక్ పోలీస్ అసిస్టెంట (వాలంటీర్)ఉద్యోగానికి శ్రీ ప్రేమ ఎంపిక కావడం తో దృవీకరణ పత్రం అందజేశారు,శిక్షణ పూర్తి కావలిసి ఉంది,ట్రాఫిక్ పోలీస్ అసిస్టెంట్ (వాలంటీర్) గా ఎంపిక కావడం పట్ల ,శ్రీ ప్రేమ స్పందన,కుటుంబ సభ్యులు, బందువులు కాదని మమ్మల్ని హేళన చేసిన, సమాజం మమ్మల్ని చీదరించుకున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మమ్మల్ని అక్కున చేర్చుకుంది,మమ్మల్ని సమాజంలో భాగస్వామ్యం చేసినందుకు,స్త్రీ పురుషులకు సమానంగా , ట్రాన్స్ జెండర్ లో ఒకరిగా లింగ మార్పిడి చేసుకున్న మాకు ఈ ఉద్యోగ అవకాశం ఇవ్వడం హర్షణీయం రాబోయే రోజుల్లో విద్య,వైద్య ఉపాధి రంగాల్లో స్త్రీ పురుషులకు సమానంగా ట్రాన్స్ జెండర్ లకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

### - ఘనంగా సన్మానించిన క్రీడాభిమానులు

ఎండపల్లి,ప్రభాతవార్త:

ఔమండల కేంద్రానికి చెందిన విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు, త్వరలో నారాయణఖేడ్ జిల్లా ముండిమల్‌లో ఈ నెల 9 వ తేదీన జరుగ నున్న 68వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎండపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు పులి రూబీ రతన్,భూసారపు హానిక. ఎంపికయ్యారు, ఈ విషయం తెలుసుకున్న క్రీడా భిమానులు, హర్షం వ్యక్తం చేస్తు, విద్యార్థులను ఘనంగా సన్మానించారు ,ఈ ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ సెక్రటరీ మరపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ క్రీడాకారులు, కూనుకుట్ల వెంకటరెడ్డి.మరపల్లి.శ్రీనివాస్ రెడ్డి, మరపెల్లి రవీందర్ రెడ్డి ఎండి. అబ్బి మాజీ సర్పంచ్



గంగాధర్ నందిరెడ్డి బూరగడ్డ శ్రీనివాస్ ,ఇబ్రహీం,దేవి,రవి,నారాయణ.మంతెన నర్సయ్య, లక్ష్మణ్. అఫ్సర్. మల్లేష్ రవి. హరీష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# 1 కోటి 31 లక్ష 97 వేల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

### -అభివృద్ధి విషయంలో రాజిపడేది లేదు
### -పట్టణ ప్రజలందరికీ మంచినీటి సమస్య లేకుండా చేస్తాం
### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి, ప్రభాతావార్త:

పెద్దపల్లి పట్టణంలోని 26, 27, 28 వార్డులల్లో ప్యాకేజి9 ద్వారా టి యు ఎఫ్ ఐ డి సి 1 కోటి 31 లక్షల 97 వేల రూపాయల నిధులతో నూతనంగా నిర్మాణాలు చేపట్టే సీసీ రోడ్లు డ్రైనేజీ, కల్వర్ట్ ల నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్లు నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ్ రమణారావు శంకుస్థాపనలు చేసారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజి పడే ప్రసక్తే లేదని, ప్రజా పాలన పెద్దపల్లి పట్టణం సుందరీకరణ జరుగుతుందని, పట్టణ ప్రజలందరికీ త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని, సీఎం చొరవతో పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిదులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీఓ శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులు

బుగ్గారం ప్రభాత వార్త 8:



డిసెందర్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్ కరీంనగర్ వారి స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలియచేసి అంత్యక్రియలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వేముల సుభాష్ మాటా ్లడుతూ శ్రీనివాస్ బుగ్గారం మండలం లో ఎంపీడీఓ గా దాదాపు 10నెలలు గా విధులు నిర్వహిస్తున్నారు వారు చాలా సౌమ్యులు రాజకీయ నాయకులతో ప్రజలతో అధికారులతో అందరితో కలిసి మెలిసి ఉండే వారు ఒక మంచి అధికారి ని మేము కోల్పోయాము అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు నగునూరి నర్సగౌడ్, జంగ శ్రీనివాస్, సమీద్, నగునూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద వృద్ధురాలు మృతి చెందడంతో అంత్యక్రియలకు సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దూసముడి నర్సవ్వ అనే పేద వృద్ధురాలు అనారోగ్యంతో ఆదివారం మరణించగా అంత్యక్రియల కోసం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది జాజల రమేష్ రూ.5 వేలు సాయం అందించారు.మృతురాలి కుటుంబం తీవ్ర పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు కోసం మృతురాలి ఇంటికి వెళ్లి భర్త నర్సయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాల గణేష్ తో కలసి సాయం అందించారు.

# ఘనంగా అయ్యప్పఅరట్టు మహోత్సవం

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో ఆలయ వ్యవస్థాపకుడు తాటి పెల్లి ఈశ్వర్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అరట్టు మహో త్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు గురుస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలతో వాడ వాడలు తిరుగుతూ శోభయాత్ర లో అయ్యప్ప స్వామి భక్తులు డీజే చప్పులతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమం అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలుకు ఘన నివాళ్ళు

నెల్లికుదురు,డిసెంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని కాచికల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శోభ మరణం తీరనిలోటని డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు.కాగ మృతురాలు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...చిన్నతనంలో శోభ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందటం బాదాకరమన్నారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపి,కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ స్దానికి నాయకులు ఇట్టి దేవేందర్‌రెడ్డి,పాశం వీరయ్య,పెరుమాండ్ల మురళి,ప్రణయ్,యాదగిరి, అశోక్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీ ఫైబర్ ద్వార ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు అందిస్తాం

**- ఇంటి నుండే 150 రకాల పౌరసేవలు**

**- పైలెట్ ప్రాజెక్టు కింద మూడు గ్రామాల్లో సేవలు ప్రారంభం**

**- ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు టి ఫైబర్ ద్వార అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన టి ఫైబర్ యాప్‌ను పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మంథని డివిజన్‌లోని అడవిశ్రీరాంపూర్ గ్రామ పంచాయితీ ప్రజలతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలసి మంత్రి శ్రీధర్‌బాబు వీడియో కాన్ఫరెన్సులో పాల్గొనా న్నరు. ఈ సందర్బంగా మంత్రి శ్రీదర్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు అందించే ఫైబర్ యాప్ ద్వార టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టివి, కంప్యూటర్ వంటి వివిధ రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని వీటిని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు .రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తుగా 3పైలెట్ గ్రామాలను ఎంపికచేసి టి ఫైబర్ యాప్ ద్వార ఇంటింటికకి ఇంటర్నెట్ కనెక్షన్ సౌకర్యాలు కల్పించామని ఆయన అన్నారు. వీటినుండి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా వీటిని విస్తరింపజేస్తామన్నారు. టిఫైబర్ ప్రాజెక్టు ద్వార మొదటి సంవత్సరం 30వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్‌బా ్యండ్ కనెక్షన్స్ అందిస్తామన్నారు. అదేవిధంగా మీ సేవా ద్వార 150 రకాల పౌరసేవలను ప్రజలకు మరిత చేరువ చేయయటానికి తమ ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌సిద్దం చేయటంతో పాటు రద్దీప్రాంతాల్లో క్యూఎస్కేలను ఏర్పాటు చేయనున్నదని ఆయన అన్నారు. అదేవిదంగా షాపింగ్ మాల్స్, మెట్రో స్టేషన్లు, సమీకృత కలెక్టరేట్లు ఇతర ప్రాంతాలు ఇంటరాక్టీవ్ క్యూఎస్కే ద్వార ప్రజలు పౌరసేవలు పొందవచ్చునని వీటితో పాటు ధరఖాస్తు చేయటం, చెల్లింపులు చేయటం సర్టిఫికేట్ ప్రింట్ తీసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. అదేవిధంగా మీసేవాలో కొత్త సర్వీసులను చేర్చటం జరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. వీటిలో పర్యాటక హోటళ్లు, ప్యాకేజీలు బుకింగ్, దివ్యాంగుల గుర్తింపుకార్డులు, వయోవృద్దుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికేట్ల జారీ అటవీశాఖకు సంబంధించిన వన్య ప్రాణుల భాదితులకు సహాయం కొత్తవి జారీ, వాల్టాచట్టం కింద చెట్లను తొలగింపు తరలింపుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇదిలా ఉండగా పైలెట్ ప్రాజెక్టు కింద మంథని డివిజన్ ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటరె న్నట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు కలెక్టర్ కృతజ ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపివో వీరబుచ్చయ్య, జడ్పీ సీఇవో నరేందర్, మంథని ఆర్డీవో సురేష్‌తో పాటు ముత్తారం గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మైనింగ్ యూనివర్సిటీ కోసం కృషి చేస్తా.. ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్‌రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సింగరేణి ఏరియా కోల్‌బెల్ట్ ప్రాంతంలో బొగ్గు గనిలో పనిచేస్తున్న పట్టభద్రుల చిరకాల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, కోల్‌బెల్ట్ ఏరియాలో మైనింగ్ యూనివర్సిటీకి కృషి చేస్తానని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గనీ కార్మికులకు అభయం ఇచ్చారు. గత రెండు రోజులుగా పారిశ్రామిక ప్రాంతాలైన గోదావరిఖని, రామగుండం, మంచిర్యాల ప్రాంతాలలో నరేందర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేస్తున్నారు. బొగ్గుగనులలో పనిచేస్తున్న పట్టభద్రుల ఆహ్వానం మేరకు అభ్యర్థి నరేందర్ రెడ్డి బొగ్గు బావుల వద్దకు వెళ్లి, వందలాది మంది కార్మికులను కలిసారు. తలకు బొగ్గుగని సెఫ్టీ లైటింగ్ పెట్టుకుని, సింగరేణి అధికారుల అనుమతితో, కొంత దూరం గనిలోనికి వెళ్లి, కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాలు పనిచేసారు. అనంతరం పట్టభద్రులైన కార్మికులతో మాట్లాడుతూ రేపు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే, ఎమ్మెల్సీ పదవికి వన్నెతెస్తానని, సింగరేణి కార్మికులకు పెండింగ్‌లో ఉన్న డిఏల విడుదల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ఉద్యోగులకు నగదు రహిత హెల్త్ స్కీం అమలు చేస్తానని నరేందర్ రెడ్డి కొల్‌బెల్ట్ ఏరియాలో విస్తృతంగా ప్రచారం చేసారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా కేంద్రాలలో సింగరేణి, ఎన్టిపిసి, ఆర్ఎఫ్‌సిఎల్‌లో స్థానిక యువతకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం పొరాడుతానని, కొల్‌బెల్ట్ ఏరియా ప్రాంతంలో 80శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు ఇప్పించే విధంగా కృషి చేస్తానని, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కార్మికులకు అభయం ఇచ్చారు. సింగరేణి ఎన్టిపిసి ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసి, ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే విదంగా కృషి చేస్తానన్నారు. కోల్‌బెల్ట్ ఏరియా పారిశ్రామిక ప్రాంతాలలో పోటీ పరీక్షలకు గ్రూప్స్ నుండి సివిల్స్ స్థాయి వరకు ప్రిపేర్ అయ్యే విధంగా సెంట్రల్ లైబ్రరీ నిర్మించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. తాను అన్ని వర్గాల ప్రజల సహకారంతో మేదావులు, విద్యావేత్తల సహకారంతో 34 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడంతో పాటు విద్యార్తులకు చక్కటి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అందించడం జరిగిందని నరేందర్ రెడ్డి అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని, ఉద్యోగులు, నిరుద్యోగులు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పొరాటం చేసేందుకు సిద్దంగా ఉన్నానని, రేపు రానున్న పట్టభద్రుల ఎన్నికలలో తనకు అవకాశం కల్పిస్తే, ఉద్యోగుల, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యలపై కృషి చేస్తానని నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రజాసేవ చేయడానికి తాను మంచి ఆలోచనలతో రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యావంతులు, ఒకసారి తనకు అవకాశం కల్పించి, ఆధారిస్తే, విద్యారంగ సమస్యలపై శాసనమండలిలో గళమెత్తుతానని, పున:రుద్ఘటించారు. పట్టభద్రుల ఓట్లతో గతంలో గెలిచిన రాజకీయ నాయకులు ఉద్యోగుల, పటభద్రుల సమస్యలను గాలికి వదిలేసారని, వారిని పట్టించుకోవడం లేదని, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణలో నిరుద్యోగుల సమస్య అధికంగా ఉందని, నిరుద్యోగులంతా నిరాశ, నిస్పృహాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డిగ్రీలు, పిజీలు, బిఈడిలు, పిహెచ్‌డిలు చేసిన ఉద్యోగాలు రావడం లేదని, 1998 డిఎస్సి వాళ్లు నేటికి ఉద్యోగాల కోసం, న్యాయస్థానాలను ఆశ్రయించి ఎదురుచేస్తున్నారని, వారి కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే, హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ డిగ్రీ, పిజీ కళాశాలల యజమానులు మూడు సంవత్సరాల నుండి స్కాలర్ షిప్‌ల బకాయిలు విడుదల గాక, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. తన ఆల్ఫోర్స్ విద్యాసంస్థలలో చాలా మంది నిరుపేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించి, ఉచిత విద్యతో పాటు వసతులు కల్పించానని, తాను చేసిన మంచి పనుల డాటా తల్లిదండ్రుల్లో ఉందన్నారు. రేపు భవిష్యత్తులో తన దృష్టికి వచ్చిన నిరుపేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పిస్తానని సింగరేణి ప్రాంత కార్మిక కుటుంబాలకు నరేందర్ రెడ్డి అభయం ఇచ్చారు. తాను రాజకీయాలలోకి ప్రజాసేవకోసమేనన్నది తన ఫిలాసఫీ అని నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు.





# నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**డిసెంబర్ 9 నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలి**

**అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్2 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15 ,16 న రెండు సెషన్లు గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులకు అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. డిసెంబర్ 9 నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేయడం జరుగు తుందన్నారు తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలన్నారు. హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకుని రావాలని, ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదని, బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలు లేదన్నారు.

# కల్లెడ గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లేడ లో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం అభివృది చర్చ కోసమే గ్రామ సచివాలయం గ్రామ పంచాయతీ భవనం ప్రజలకు గ్రామ సమస్యలను అధికార దృష్టికి తీసుకెళ్లడానికి గ్రామపంచాయతీ ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు కల్లెడ గుత్రాజ్ పల్లి ప్రభుత్వ స్థలం లో మంచి ప్రభుత్వ సంస్థను ముఖ్యమంత్రి సహకారంతో తీసుకురావడానికి కృషి చేస్తా అన్నారు లక్ష్మి పూర్ నుండి గుట్రాజ్ పల్లి కల్లెడ వరకు బి టీ రోడ్డు మంజూరు చేసి పనులు కూడా పూర్తి కవచ్చాయి అని తెలిపారు మహిళ సంఘం సభ్యులు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయగ నిధుల మంజూరుకు హామీ ఇవ్వడం జరిగింది జగిత్యాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నానని మహిళా సంఘం భవనానికి విశ్వ బ్రాహ్మణ కుల సంఘం భవనం కు నిధులు మంజూరు చేస్తానని గ్రామం లో కుల మత తేడా లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు అర్హులైన నిరుపేదలకు జనవరి నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరులో పేద మధ్యతరగతి వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సందీప్ రావు మాజీ సర్పంచ్ మహేశ్వర రావు మాజీ ఎంపీటీసీ పరశురాం గౌడ్ ఎంపీఓ రవి బాబు తిని రాజా మల్లయ్య సీనియర్ నాయకులు రాజన్న మహేశ్వర రావు రామచంద్రం అంకతిగంగాధర్ బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి నారాయణ రెడ్డి దమ్మ సురేందర్ రెడ్డి శ్రీనివాస్ రమేష్ అంజి మల్లేష్ గాదె శ్రీనివాస్ సురేష్ నాయకులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

